


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 4 అక్టోబర్ 2025 పేజీలు 13


## లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్‌లు అందజేత

కోర్టు కేసులతో ఆగిపోయి క్లియరెన్స్ అయిన డబుల్ బెడ్ రూమ్‌లను లబ్ధిదారులకు అందజేసిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గతంలో డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపుకు సంబంధించి కోర్టులో కేసు కొనసాగడంవల్ల,లబ్ధిదారులకు డబుల బెడ్ రూమ్‌లు అందని ద్రాక్షగా మిగలడంతో, ఏట్టకేలకు కోర్టునుంచి అట్టి డబుల్‌బెడ్ రూమ్‌లకు తగిన క్లియరెన్స్ రావడంతో, శుక్రవారం రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా లబ్ధిదారులకు మినిస్టర్స్ క్వార్టర్స్‌లో డబుల్ బెడ్ రూమ్ పట్టాలను పంపిణీ చేశారు. కోర్టునుంచి క్లియరెన్స్ లభించిన వాటిలో చార్మినార్,మలక్‌పేట్, యాకుత్‌పురా,చాంద్రాయణ్‌గుట్ట నియోజక వర్గాలకు సంబంధించిన లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా మినిస్టర్స్ క్వార్టర్స్‌లో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ పట్టాలను అందజేశారు. అంబర్‌పేట్‌లో 134,బహదూర్‌పురాలో 294,బండ్లగూడలో 155,చార్మి నార్‌లో 209,సైదాబాద్‌లో 206,ఇతర ప్రాంతాల్లో ఉన్న 28 డబుల్ బెడ్ రూమ్‌లలో మొత్తంకల్పి 1,024 మంది లబ్ధిదారులకు రాష్ట్ర మంత్రి డబుల్ బెడ్ రూమ్‌ల పట్టాలను అందజేశారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి చేతులమీదుగా 75మంది లబ్ధిదారులకు పట్టాలను అందజే యడం జరిగిందని, మిగతా పట్టాలను సంబంధిత మండల కార్యాలయంలో పట్టాలను పంపిణీ చేస్తారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బల్దియా మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్,ఏమ్మెల్యేలు ,హైదారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కదిరవన్ పలాని,హైదారబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణతోపాటు పలువురు తహసిల్దార్లు దితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రావణదహన వేడుకలు

- జమ్మిచెట్టుకు పూజలు చేసిన విజయశాంతి
- సమ్మక్కసారలమ్మకు వారుసులుగా తెలంగాణ అక్కాచెల్లెల్లు
- బాబా ఫసియుద్దీన్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. విజయదశిమి సందర్భంగా బోరబండ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ఆద్వర్యంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎంఎల్‌సీ విజయశాంతి ముఖ్యఅతిథులుగా పాల్గొని జమ్మిచట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం బోరబండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రావణున్ని దహనం చేసి రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబా ఫసియుద్దీన్ ఆహ్వానం మేరకు గత సంవత్సరం సైతం దసరా వేడుకల్లో పాల్గొన్నాను. ఈ సంవత్సరం ఆహ్వానం అందుకున్న నాటి నుండి మీ ముందుకు రావాలి ముఖ్యంగా చెప్పాలంటే ఇక్కడి దేవాలయాలలో ఉన్న శక్తి నన్ను ఇక్కడికి రప్పించిందని ఆనందం వ్యక్తం చేశారు. పురాణాల్లో తెలిపినట్టుగా విజయదశిమి అనేది దృష్ట్య శక్తులను ప్రాలదోలి మంచికి స్వాగతం పలకడం కోసమని దీని సారంశం. రాజకీయ ఉపన్యాసం కాదు కాని గత 10 యేండ్ల బీఆర్‌ఎస్ అవినీతి పాలనలో కేసీఆర్ కుటుంబం బాగుపడింది కాని రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను దూరం చేయడానికి కారు పార్టీని ప్రాలదోలి హస్తంకు అధికారం కట్టబెట్టారని తెలిపారు. బాబా మాట్లాడుతూ తెలంగాణ అక్కాచెల్లిళ్ళు అంటే సమ్మక్కసారళమ్మ వారసులు వారికి మంచేంటో మోసపూరిత మాటలపై పూర్తి అవగాహన ఉంది. రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి అండగా ఉంటు జూబ్లీహిల్స్‌లో హస్తం విజయానికి మీరంతా సహాకారం అంధించాలని అక్కడ ఉన్న మహిళలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు మహమ్మద్ ముస్తఫ, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణ బిల్లుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి

బీజేపీ లీగల్ సెల్ డిమాండ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, హత్యలు, బెదిరింపుల నేపథ్యంలో న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని బీజేపీ తెలంగాణ లీగల్ సెల్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు న్యాయ, న్యాయశాఖ (1/సి) మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ కి బీజేపీ లీగల్ సెల్ ప్రతినిధులు వినతిపత్రాన్ని సమర్పించారు.తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఎ. నరసింహ రెడ్డి, వైస్–చైర్మన్ కె. సునీల్ గౌడ్, బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ గోకుల్ రామారావు, జాయింట్ కన్వీనర్ ఎస్. జనార్దన్ లు సంతకం చేసిన ఈ వినతిపత్రంలో దేశవ్యాప్తంగా 25 లక్షలకుపైగా న్యాయవాదులు ఉన్నప్పటికీ వారికి వైద్య బీమా, మరణ ప్రయోజనం, పదవీ విరమణ పథకాలు అందుబాటులో లేవని పేర్కొన్నారు. న్యాయవాదులపై దాడుల జాబితా ఉదాహరణగా ప్రతినిధులు పేర్కొన్నట్లుగా, గత కొన్నేళ్లలో తెలంగాణలో పలువురు న్యాయవాదులు దాడులకు గురయ్యారు. 2021లో హైకోర్టు న్యాయవాదులు గట్టు వామరావు, పి.వి. నాగమణి హత్యకు గురయ్యారు. అలాగే నల్గొండ జిల్లా న్యాయవాది శ్రీ యుగంధర్ పై రౌడీషీటర్లు దాడి చేశారు. ఇటీవల మేడ్చల్, మహేశ్వరం, కూకట్‌పల్లి, నాంపల్లి,

మిగతా 2లో

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ఘన స్వాగతం

నగర పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్ నగర పర్యటనలో భాగంగా శుక్రవారం బేగంపేట విమానాశ్రయంకు విచ్చేసిన సందర్భంగా హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు

## -మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:విజయదశమి అంటే చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు అని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్,అమీర్ పేట డివిజనుల్లోని వివిధ ప్రాంతాల్లో జరిగిన దసరా వేడుకలకు ఆయన ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.జమ్మి చెట్టు పూజ,రావణ దహన కార్యక్రమాలను చేశారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిషా రుడనే రాక్షసుడిని అమ్మవారు వధించింది విజయదశమి రోజు అన్నారు.రావణ సంహారం కూడా జరిగింది అదే రోజని పేర్కొన్నారు.అందుకే చెడుపై మంచి సాధించిన విజయాన్ని వేడుకగా భారతీయులు దసరాను జరుపుకుంటారన్నారు.ఇది కేవలం చరిత్రకు సంబంధించిన విషయం కాదన్నారు.ప్రతి వ్యక్తిలోనూ మంచి చెడు రెండూ ఉంటాయన్నారు.తమలోని చెడును మంచితో జయించగలినప్పుడు విజయదశమి స్ఫూర్తిని కొనసాగించినట్లు అవుతుందన్నారు.ప్రజలందరిపై అమ్మవారి అనుగ్రహం ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్



కొలన్ లక్ష్మి,డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,హనుమాన్ దేవాలయ ఈఓ సత్యనారాయణ,ఆలయ ప్రధాన అర్చకులు రవిశర్మ,నాయకులు సురేష్ గౌడ్,ఖలీల్,రాజేష్ ముదిరాజ్,కొలన్ భూపాల్ రెడ్డి అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,నాయకులు ప్రవీణ్ రెడ్డి,వేడుకల నిర్వాహకులు పీయూష్ గుప్త,ఉత్తమ్ కుమార్ సింగ్,రామ్ నివాస్ బన్సాల్,గులాబ్ సింగ్,కూతురు నర్సింహ, హరిసింగ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వూ స్కూల్, బుక్-ఎన్- ఈవెంట్, ఎస్కెన్ ఉత్సవ సమితి వారిచే శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలు

- ఉత్సవాలలో ఆకట్టుకున్న ఆపరేషన్ సిందూర్ ఘటన బొమ్మల ప్రదర్శన
- ఉత్సవాలకు హాజరైన కొలిశెట్టి సంజయ్‌కుమార్
- సంజయ్‌ని సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ బ్యాంక్ కాలనీలో వూ స్కూల్, బుక్ - ఎన్ - ఈవెంట్ వ్యవస్థాపకులు, ఎస్.కె.ఎన్ ఉ త్సవ సమితి కన్వీనర్ ఎన్.సి మాస్టర్ మనోహర్ ఆధ్వర్యంలో నారీ శక్తి దుర్గమ్మ మండపాన్ని ఏర్పాటు చేసి శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మ వారికి ప్రతి రోజు విశేష పూజలు, ప్రత్యేక అలంక రణతో ఉత్సవాలను జరపించారు. నారీ శక్తి దుర్గమ్మ వారి మండపం ప్రాంగణంలో ఇటీవలే పలామాలో జరిగిన ఉగర దాడి, భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఘటనకు సంబందించిన సన్నివేశాలతో కూడిన మట్టి బొమ్మలతో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎస్.కె. ఎన్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ విజయదశమి పండుగరోజు ఉత్సవాలలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాస్టర్ ఎన్ సి మనోహర్ సంజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విభిన్న రీతిలో వినాయక, దుర్గమ్మ వారి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తునన మాస్టర్ మనోహర్‌ను అభినందించారు. ఈ సంవత్సరం నారీ శక్తి దుర్గమ్మ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ సిందూర్ ప్రదర్శన ఉత్సవాలలో పాల్గొన్న ప్రతి ఒక్క భక్తులలో దేశ భక్తి, జాతీయ వాదాన్ని మరింత పెంపొందించే విధంగా ప్రదర్శన ఏర్పాటు చేయడం అభినందనీయం, సంతోషించదగ్గ విషయమన్నారు. అమ్మ వారి దివ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని అమ్మ వారిని ప్రార్దిస్తున్నట్లు సంజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.ఎన్ కళాక్షేత్రం ఛైర్మన్ డా. ఎన్.సి కృష్ణకుమారి, డా. ఎన్.సి ఆచార్య వెంకట్, మనోజ్ఞ, వూ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌జివోస్ కార్యాలయంలో గాంధీ-లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ముజీబ్‌హుస్సేనీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిఎన్‌జివోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో గాంధీ జయంతి-లాల్ బహద్దూర్ శాస్త్రిల జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీ పాల్గొని, గాంధీజీ,లాల్‌బహద్దూర్ శాస్త్రిల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్,కె.ఆర్.రాజ్‌కుమార్,విద్యాశాఖ సభ్యులు అక్బర్ హుస్సేన్,నుమాన్, రాకేష్,కిరణ్,బాలాజీ గొస్వామి,బంగారిహా,పరశురామ్,శివ శంకర్,మహేందర్ ,రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మండలి చిన్నయాదవ్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీఆర్ఎస్ నేత మండలి చిన్నాయాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మల్కా జిగిరి లోని ఆయన నివాసం వద్ద బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆనందోత్సాహల నడుమ ఆయన కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. రాజకీ యాలకతీతంగా ఆయనను యువత, బీసీ సంఘాల నాయకులు, వివిధ అసోసియేషన్ నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేష్ కుమార్, నవీన్ యాదవ్ , మేరు శ్రీధర్, మౌలాలి



డివిజన్ కు చెందిన మారెడ్డి రాజ శేఖర్ రెడ్డి తదితరులు చిన్నాయాదవ్ ను కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా ఆయనకు మెమోంటోను అందజేసి జన్మదిన శుభాకాం క్షలు తెలియజేశారు.సిరిసంపదల తోఆయన నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండా లని, రాజకీయంగా ఉన్నత పదవులు పొంది ప్రజలకు తన సేవలందించాలని ఆయన అనుచరులు, అభిమానులు ఆకాంక్షించారు.

# న్యాయవాదుల రక్షణ బిల్లుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**నాగర్‌కర్నూల్ బార్ అసోసియేషన్లకు చెందిన పలువురు న్యాయవాదులపై కూడా దాడులు జరిగాయనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. **ముఖ్యమైన డిమాండ్లు ...** పార్లమెంటులో న్యాయవాదుల రక్షణ బిల్లు తక్షణం ఆమోదం అన్ని న్యాయవాదులకు వైద్య బీమా కల్పన మరణానంతర ప్రయోజనాలు, పదవీ విరమణ ప్రయోజనాలు అందజేయడం జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ అందించడం న్యాయవాదులు న్యాయవ్యవస్థకు అంతర్భాగమని, వారు పౌరుల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తారని, కానీ తరచూ బెదిరింపులు, దాడులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల వృత్తిపరమైన సేవలు సురక్షితంగా కొనసాగడానికి కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ లీగల్ సెల్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి లక్ష్మణ్, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గాంధీ జయంతిని పురస్కరించుకుని శిల్పనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అందరికి పండ్లను పంపిణీ చేశారు. అంతకుముందు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో దసరా పండుగ వేడుకలను అత్యంత వైభవంగా జరుపుకుని,ఒకరినొకరు జమ్మి ఆకు ఇచ్చుకుని దసరా పండుగ శుభకాంక్షలు తెలియజేశారు.

## అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో జరిగిన అలైబలై కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, చీకోటి ప్రవీణ్‌కుమార్, నాయకులు విజయలక్ష్మి, గోరెటి వెంకన్నలను కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## దత్తాత్రేయ అలయ్ బలయ్‌లో పాల్గొన్న నర్రి స్వామి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహైదారాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా కేంద్ర మాజీ మంత్రి,మాజీగవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో జరిగిన అలై బలై కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్యవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ , హై కోర్ట్ న్యాయవాది పాల్గొన్నారు. దత్తాత్రేయ అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న అనేక మంది బంధువులను, పెద్దలను కలుసుకోవడం సంతోషదాయకంగా ఉందని, ఈ కార్యక్రమం ద్వారా ఆత్మీయత అనురాగాలు ప్రత్యేకంగా నిలిచాయని ఈ సందర్బంగా నర్రి స్వామి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య భారతి జాతీయ నాయకులు సురేంద ర్‌రెడ్డి, నాగుల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్తీమాత ఆలయంలో ఘనంగా ముగిసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

## ఆలయంవద్ద భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా సహకరించిన పోలీసు-ట్రాఫిక్ అధికారులకు ధన్యవాదాలు-వై.బాబూగురు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ముస్లీంజంగ్ బ్రిడ్జి చౌరస్తాలోగల చారిత్రాత్మకమైన శ్రీ భూలక్ష్మమ్మ (ధర్తీమాత) దేవాలయంలో అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా గురువారం రాత్రి ఘనంగా ముగిశాయి. ఈనెల 22వ తేదినుంచి ప్రారంభం అయిన అమ్మవారి దేవి నవరాత్రి ఉత్సవాలు ఆలయ పూజారి వై. బాబుగురు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఇక్కడి అమ్మవారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి,అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంవద్ద భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ పూజారి వై. బాబూగురు ఆధ్వర్యంలో పెద్ద ఏత్తును కృషి చేశారు. ఈ సందర్భంగా ప్రతి రోజు ఆలయ ప్రాంగణంవద్ద ట్రాఫిక్‌ను అరికట్టేందుకుగాను అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ నునావత్ రవి ఆధ్వర్యంలో,గోషామహల్, సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ల ఆధ్వర్యంలో లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తమవంతు ఎంతో కృషిచేసినట్లు, తమవంతు బాధ్యతగా ,వారికి ఆలయ కమిటీ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిఇయజేసు_న్నట్లు ఆలయ పూజారి వై. బాబూగురు తెలిపారు. అదేవిధంగా భక్తులుసైతం సుదూర ప్రాంతాలనుంచి వచ్చి ఇక్కడి అమ్మవారిని ఎంతో భక్తిపూర్వకంగా దర్శించుకుని,తమ



మొక్కుబడులను చెల్లించుకున్న భక్తులకుకూడ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు, అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ప్రత్యేకంగా ప్రసాదాన్ని వితరణ చేసిన దాతలకు, విద్యుత్ శాఖ,బల్దియా ,దేవాదాయ శాఖ అధికారులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వై. బాబూగురు చెప్పారు.

## మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత గ్లాస్ కోటెడ్ సింథటిక్ చైనా మాంజాను పట్టుకున్న ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిషేధిత గ్లాస్ కోటెడ్ సింథటిక్ చైనా మాంజాను అమ్ముతున్న ఇద్దరు నిందితులను పట్టుకుని వారివద్దనుంచి సుమారు ఏడు లక్షలకుపైగా విలువగల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈకేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ...మంగళ్‌హాట్‌కు చెందిన గణేష్ విగ్రహాల తయారి అయిన సుమిత్ సింగ్ (31),ఇదే ప్రాంతానికి చెందిన రాజేష్ సింగ్ (52)లు ఇద్దరుకల్సి సీజనల్ వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. రాబోవు సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని పతంగులతోపాటు చైనా మాంజాను తయారిచేసి,బాగా డబ్బును సంపాదించుకోవచ్చని తగిన ప్రణాళికను తయారుచేసుకుని వీరిద్దరుకల్సి రహస్యంగా న్యూఢిల్లీనుంచి విక్రమ్ ఆరోరానుంచి మాంజా దారాన్ని ఇన్‌స్టాగ్రామ్‌ద్వారా తగిన ఆర్డర్‌ఇచ్చి, నగరంకు తీసుకువచ్చి,అధిక ధరకు అమ్ముతున్నట్లు తమ పోలీసులకు తగిన సమాచారం లభించడంతో, ప్రత్యేకంగా మంగళ్‌హాట్ పోలీసులతోకల్సి తమ పోలీసులు దాడులు నిర్వహించి,ఇద్దరు నిందితులను పట్టుకుని,వారివద్దనుంచి సుమారు ఏడు లక్షల 20వేల విలువైన మాంజా దారాలను ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు,నిషేధిత దారాన్ని సరఫరా చేస్తున్న ప్రధాన నిందితుడు విక్రమ్ ఆరోరా పరారీలో ఉన్నట్లు, సుమిత్‌సింగ్‌మీద పలు కేసుల్లో నిందితుడని ఆయన తెలిపారు. ఈదాడి కేసులో ఇన్‌స్పెక్టర్ యు. చంద్రశే ఖర్,ఎస్.ఐ.లు ఎం. అనంత చారి,ఎస్. కరుణాకర్‌రెడ్డి, పి. నాగరాజులోపాటు జోన్ సిబ్బంది, మంగళ్‌హాట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వనస్థలిలో వైభవంగా జరిగిన శ్రీ వారి బ్రహ్మోత్సవాలు

## మహాదాశీర్వచనము పండిత సన్మానం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం సచివాలయనగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం యాగశాలలో మహా పూర్ణాహుతి, తిలక ధారణ, చక్రస్నానం, కుంభ సంప్రోక్షణ, రాత్రి దేవస్థాన పాలక వర్గము వారికి మహాదాశీర్వచరనము, పండిత సన్మానం , దేవస్థానం పాలకవర్గం అధ్యక్షుల వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందేశం కార్యక్రమాలు జరిగాయి. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి కూడా శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయని, ఉత్సవాల సందర్భంగా విశేషం గా విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, ప్రత్యేక హోమాలు, ప్రత్యేక అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయని ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య వివరించారు. ఉత్సవాలకు విచ్చేసే వృద్దులు, వికలాంగులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, శ్రీధర్, రామలక్ష్మి, సాంబశివరావు, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్‌కుమార్, సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్‌కు జవహర్‌నగర్ నాయకుల దసరా శుభాకంక్షలు



జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ (జంగయ్య)యాదవ్‌ను జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్, బూడిద వెంకటేష్, ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, బాషపల్లి రమేష్‌చారిలు శుక్రవారం బోడుప్పల్‌లోని ఆయన నివాసంలో కలిసి బంగారాన్ని ( శమీపత్రం) అందజేసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీవెంకటేశ్వర స్వామి వారి వస్త్రం కప్పి సన్మానించారు. అదేవిదంగా మాజీ ఉప మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు బల్లి శ్రీనివాస్ కూడా వజ్రేష్‌యాదవ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఇంచార్జి మాట్లాడుతూ.. పేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించి వారి అభ్యున్నతికి బాటలు వేయాలన్నదే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమన్నారు. జవహర్‌నగర్‌లో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులందరూ దరఖాస్తు చేసుకొవాలని తెలిపారు. జవహర్‌నగర్ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకే వస్తానన్నారు.



## ఎఫ్ఐపీ సిల్వర్ హైదరాబాద్ 2025 పాడెల్ టోర్నమెంట్

అమీర్ పేట,మేజర్ న్యూస్:ఇండియన్ పాడెల్ ఫెడరేషన్ మొట్టమొదటి ఎఫ్ఐపీ సిల్వర్ హైదరాబాద్ 2025 టోర్నమెంటును ప్రకటించింది.ఈ విషయమై ఐపీఎఫ్ అధ్యక్షులు స్నేహ అగ్రహారం సెహగల్ మాట్లాడుతూ అక్టోబరు 3న టోర్నమెంట్ ప్రారంభమవుతుందన్నారు.అక్టోబర్ 7 నుంచి 12 వరకు నగరంలోని కేజీబీవీఏలో పోటీలు జరుగుతాయని తెలిపారు.అంతర్జాతీయ ఫాడెల్ ఫెడరేషన్ ఈ టూర్ ఈవెంటుకు రికార్డు స్థాయిలో రూ.15లక్షల రూపాయలు ప్రైజ్ పూల్ ప్రకటించిందన్నారు.రాధా టీఎంటీ చైర్మన్ సునీల్ సరాఫ్ మాట్లాడుతూ తమ సంస్థ టైటిల్ స్పాన్సర్ గా వ్యవహరిస్తోందన్నారు. దేశాన్ని పాడెల్ కు ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ఇది తొలి అడుగుగా అభివర్ణించారు.ఈ టోర్నమెంట్ ద్వారా అంతర్జాతీయ ఆటగాళ్ల నైపుణ్యం మన దేశ పాడెల్ క్రీడ భవిష్యత్తును కలుపుతుందన్నారు.ఈ చారిత్రక ఈవెంట్‌కు హైదరాబాద్ వేదిక కావడం తమకు గర్వకారణంగా పేర్కొన్నారు.ఎందుకంటే ఆట మైదానంలో అయినా,బయట అయినా దేశాన్ని మరింత బలంగా తీర్చిదిద్దాలి తమ కంపెనీ సిద్ధాంతాన్ని ఇది సూచిస్తుందన్నారు. సెమీ ఫైనల్, ఫైనల్ మ్యాచులను ఎఫ్ఐపీ యూట్యూబ్ ఛానల్ తో పాటు జూమ్ టీలో కూడా ప్రత్యేక ప్రసారం చేయనున్నారని నిర్వాహకులు తెలిపారు.

## ఆర్.వెంకటరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మారబోయిన రవి యాదవ్



కొండాపూర్,మేజర్ న్యూస్ : సురభి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఆర్.వెంకటరెడ్డి ఎన్నికైన సందర్భంగా శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ "సంఘం సూచిస్తున్న సేవా భావన, కళాకారుల సంక్షేమానికి మీరు చూపే అంకితభావం ప్రాథమికంగా ఎంతో ప్రోత్సాహకరం. ఆర్. వెంకట్ రెడ్డి నాయకత్వంలో సురభి కాలనీ సంక్షేమ సంఘం కొత్త ఊపుకి, కళా రంగ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కే.ఎన్.రాములు, ప్రభాకర్ గౌడ్, వెంకట్ రెడ్డి, వెంకటచారి, గడ్డం శ్రీనివాస్, వాకిటి శంకర్, కొండకల్ శ్రీనివాస్, జంగయ్య, నవీన్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, స్వామి ముదిరాజ్, వెంకట్, సజుభాయ్, సైదులు, ఎల్ల స్వామి, శామప్ప, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT. AT MALKAJGIRI.**

OS NO. 563 OF 2025

Between:
CHANDUPATLA RAJASHEKAR REDDY And Others ... Plaintiffs
and
ALL CONCERNED
And Others. ...Defendants
To,
D-1 TO WHOM SO EVER IT CONCERNS

NOTICE

Whereas above names Plaintiffs had filed the Original Suit (OS) for Declaration, declaring the Plaintiffs as LEGAL HEIRS and SUCCESSORS of the Late GOURA REDDY CHANDUPATLA. The Hon'ble Court was pleased to Order for publication of this Notice for your appearance in the above Suit and the Matter is posted to 15.10.2025 at 10-30 a.m. either in person or by pleader duly instructed and able to answers relating to the above proceedings also taken once that in default of your appearance on the above said date the issues will be settled and OS heard and determined in your absence. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized Counsel or Otherwise the matter will be adjudicated in in due process of Law.

**A. VENKATA RAMANA REDDY**
Advocate
R/o. Flat No 504, NMR Residency, Friend's colony, Chanda Nagar,
Cell No. 9440401098

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE MEDCHAL, MALKAJGIRI AT : MALKAJGIRI

Sop No. 34 of 2025

Between:
JANNU ASHIRWADAM and another ...PlaintiffS
AND
1) The Branch Manager Bank of Baroda, Khairatabad, Hyd
2) All Concerned ...Defendants
To,
All Concerned,

NOTICE to PUBLIC

Please take notice that the above named of Plaintiffs have filed the above Sop to declare them as legal heirs and successors to the deceased Kumar' Jannu Sunitha D/o Jannu Ashirwadam R/o of west kakatiya Nagar, Naredmet, Medchal cum Malkajgiri to deposited an amount of Rs.38,179/- in the form of fixed deposit in the above bank and it is due to mature on December, 2025.

The Plaintiffs are the father and brother of the deceased kumara Sunitha filed the above petition for succession certificate to claim the amount from the bank of Rs.38179/- with interest and the case was posted 31st October, 2025.

If any person or persons have any objection may appear before the above Hon'ble Court on 31.10.2025 either in person or to their counsel to attend to the above court at about 10.30 am with necessary proof of evidence along with documents for the claim, if failing which is matter will be decided as for law.

Place: Malkajgiri,
Date : 30.09.2025
By the order of the Hon'ble Court
B. VENKATA SWAMY, ADVOCATE
Malkajgiri Court,
Cell No. 9912315449

# అణు యుద్ధం మానవాళికి తిరుగులేని విపత్తు

## 24వ ప్రపంచ కాంగ్రెస్ ప్రారంభసభలో వక్తలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచంలో "అణ్వస్త్రాలు – అత్యంత దుష్టం" అని, అణు యుద్ధం మానవాళికి తిరుగులేని విపత్తని ఇంటర్నేషనల్ ఫిజీషియన్స్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ న్యూక్లియర్ వార్ 24వ ప్రపంచ కాంగ్రెస్ ప్రారంభసభలో వక్తలు హెచ్చరించారు. ఐపిపిఎన్‌డబ్ల్యూ 24వ ప్రపంచ మహాసభ జపాన్ దేశంలోని, నాగసాకి పట్టణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. భారత్ తోపాటు 82 దేశాలనుండి వైద్యులు ప్రతినిధులుగా పాల్గొనగా, ఐక్యరాజ్యసమితి అణు నిరాయుధీకరణ వ్యవహారాల కార్యాలయం అండర్ సెక్రటరీ జనరల్ ఇజుమి నాకమిట్సు వీడియో సందేశం ద్వారా కీలక ప్రసంగం చేస్తూ వైద్యుల పాత్ర కేవలం ఆసుపత్రుల వరకు పరిమితం కాకుండా, ప్రజారోగ్య పరిరక్షణలోనూ కీలకంగా వ్యవహరించాలన్నారు. హిరోషిమా – నాగసాకిలో 80 ఏళ్ల క్రితం జరిగిన బాంబుదా డుల గాయాలు ఇంకా మానలేదని, ప్రస్తుతం ప్రపంచంలో ఉన్న సుమారు 1,200 అణు ఆయుధాలు మానవజాతికి ఎంతటి ముప్పో ఆయన స్పష్టం చేశారు. "ఇకపై హిరోషిమా లేదు, ఇకపై నాగసాకి లేదు" అనే శాంతి సంక ల్పాన్ని తరతరాలకు వారసత్వంగా అందించాలని పిలుపునిచ్చారు. భారత ప్రతినిధిగా పాల్గొన్న ఇండియన్ డాక్టర్స్ ఫర్ పీస్ అండ్ డెవలప్మెంట్ (ఐడిపిడి) జాతీయ నాయకులూ, అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ, అణ్వస్త్రాలు వివిధ దేశాల్లో శక్తి ప్రతీకలుగా కొనసాగడం మానవాళికి ప్రమాదకరం అని తెలిపారు. వివిధ దేశాలలో యురేనియం గనుల విస్తరణతో పాటు, ఉన్న ప్రదేశాలను శుభ్రపరచకపోవడం వల్ల సమాజం తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటోందని వివరించారు. పాలస్తీనా లోని గాజా పిల్లలు మరియు జపాన్ లోని హిరోషిమా %-% నాగసాకి పిల్లలు ఒకే విధమైన మానసిక గాయాలు, బాధలు పంచుకుంటున్నారని పేర్కొన్నారు. మానవజాతి భవిష్యత్తు కోసం, అణు నిరాయుధీకరణ ఉద్యమాలను ప్రపంచ వ్యాప్తంగా పటిష్టంగా నిర్మించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఐపిపిఎన్‌డబ్ల్యూ సహాధ్యక్షుడు డా. కార్లోస్ ఉమానా, ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. టాట్సుజిరో సుజుకి, ఐకాన్ కార్యనిర్వాహక అధికారి మెలిస్సా పార్క్ తదితరులు ప్రసంగించారు. భారత్ 10 రాష్ట్రాల నుండి డా. అరుణ్ మిత్ర నేతృత్వంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్యపద్మ, డాక్టర్ కూనంనేని రజిని, డా. సమతా, డా. మాధవి, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాసభ వేదికపై శాంతిదూత, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు వారు అర్పించారు

# ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్)గా సౌమిత్ర పీ శ్రీవాస్తవ బాధ్యతలు



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇండియన్ ఆయిల్‌లో డైరెక్టర్ (మార్కెటింగ్)గా సౌమిత్ర పీ శ్రీవాస్తవ బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ ఆయిల్లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. ఐఐటీ రూర్కీ నుంచి సివిల్ ఇంజినీరింగ్ పట్టభద్రులు. ముంబైలోని ఎస్‌పీ జైన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ %డ% రీసెర్చ్ నుంచి ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ పట్టా పొందారు. ఎల్‌పీజీ వ్యాపార విభాగంలో నాలుగేళ్లు పని చేసిన తర్వాత సేల్స్ విభాగంలో పలు కీలక పదవులు నిర్వహించారు. ఈ సమయంలో వ్యాపార విస్తరణలో కీలకంగా మారారు. ఎగ్జిక్యూటివ్‌గా దిగువ స్థాయి ఆపరేషన్స్, మార్కెటింగ్, స్ట్రాటజీ రంగాలలో విస్తృత అనుభవం కలిగి ఉన్నారు. వ్యాపార వృద్ధి, లాభదాయకత, వినియోగదారుల సంతృప్తి వంటి అంశాలలో మంచి రికార్డు ఆయన సొంతం. ఆయన నాయకత్వంలో నాన్-ఫ్యూయల్ కన్వీనియన్స్ స్టోర్స్, ధ్రువ రిటైల్ ట్రాన్స్‌ఫార్మేషన్ ప్రాజెక్ట్ వంటి ప్రధాన ప్రాజెక్టులు విజయవంతంగా అమలయ్యాయి. పలు సాంకేతికత, డిజిటలైజేషన్ ప్రాజెక్టులను కూడా ముందుకు నడిపారు. కొత్త భాద్యతల్లో ఆయన ఇండియన్ ఆయిల్ మార్కెటింగ్ మౌలిక సదుపాయాలకు వ్యూహాత్మక దిశను అందిస్తూ స్థిరమైన మార్కెట్ లీడర్‌షిప్, వినియోగదారుల సేవలపై దృష్టి సారించనున్నారు.

# కాచిగూడ - అనకాపల్లి రైలుకు మల్కాజిగిరిలో ఘన స్వాగతం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : సౌత్ సెంట్రల్ రైల్వే 59 వ వార్షికోత్సవ సందర్భంలో భాగం గా దసరా పండుగను పురస్కరించు కుని ప్రత్యేకంగా ప్రవేశ పెట్టిన 07055 కాచిగూడ – అనకాపల్లి రైలుకు మల్కాజిగిరి రైల్వే స్టేషన్ లో స్థానికులు, ప్రయాణికులు ఘన స్వాగతం పలికారు. ఈ రైలు ప్రతి గురువారం సాయం త్రం కాచిగూడలో 4.50 గంటలకు బయలు దేరి మల్కాజిగిరి 5 –10 గంటలకు చేరుతుం ది. ఇక్కడ నుంచి అనకాపల్లికి మరుసటి రోజు 8.00 గంటలకు చేరుకుంటుంది. తిరిగి అనకాపల్లి నుంచి సాయంత్రం 5.35 గంటల కు బయలు దేరి మల్కాజిగిరి 6–45 గంటల కు, కాచిగూడ 9–00 గంటలకు చేరుతుందని డీఆర్ డీయూ సభ్యులు నూర్ తెలిపారు. ఈ రైలు మల్కాజిగిరి లో హాల్ట్ సౌకర్యం కల్పించి నందుకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజ ర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, డివిజినల్ రైల్వేమేనేజర్, హైదరాబాద్ డివిజన్ సంతోష్ కుమార్ వర్మ ఇతర అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మల్కా జిగిరి లో రాయలసీమ ఎక్స్ ప్రెస్ ను నిలపా లని ఆయన కోరారు. ఈ సందర్భంగా వారికి ఆయన, దసరా శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో రైల్వే ప్రయాణికుల సంఘం ప్రతినిధులు ఏ.వీ స్వామి, కరీమా, పి భరద్వాజ్, వహీదా, ధనుంజయ్, హసీనా, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# రావణాసుర దహనం !!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :చెడుపై మంచి తప్పక విజయం సాధించి తీరుతుందనడానికి ప్రతీక విజయదశమి. అన్నారు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ దసరా పండుగ సందర్భంగా గాంధీనగర్ డివిజన్ లోని ఎస్ ఆర్ టీ శ్రీ పోచమ్మ శ్రీ ఉప్పలమ్మ తల్లి దేవాలయం మరియు చిక్కడపల్లి బాపు నగర్ లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రావణసూరిని భారీ ప్రతిమకు నిప్పు పెట్టి విజయదశమి వేడుకలు జరిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో సకల సుఖాలు ప్రతి ఒక్కరికీ కలగాలని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దామోదర్, మహమూద్, భరత్, చిర్ర యాదగిరి,నీరజ్,అరుణ్ కుమార్,జ్ఞానేశ్వర్,సంపత్ యాదవ్ , ప్రశాంత్, మరియు వేడుక నిర్వాహకులు బింగి సాయి కీర్త్, వినయ్,శివ ప్రసాద్,కె.సాయి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్‌కు ఘన స్వాగతం







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నగరంలోని హైటెక్స్ లో జీత్ ( జైన్స్ ట్రేడింగ్ కమ్యూనిటీ) వారి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం లో పాల్గొనడానికి శు క్రవారం వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కు మల్కాజిగిరి, వినాయక్ నగర్, మౌలాలి డివిజన్ ల కార్పొరేటర్ లు ఘన స్వాగతం పలికారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు డు ఎన్. రాంచందర్ రావు సహకారంతో బేగం పేట్ ఎయిర్ పోర్ట్ లో మంత్రిని బీజేపీ కార్పొరేటర్ లు శ్రవణ్, క్యానం రాజ్యలక్ష్మి, గున్నాల సునీ త శేఖర్ యాదవ్ లు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా స్వాగతించారు.

## మహిషాసురమర్ధిని నాటక ప్రదర్శన!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :భారతాంబ కళానికేతన్ ఆధ్వర్యం లో మహిషషాసురమర్ధిని- భక్తి రస పౌరాణిక పద్య నాటకాన్ని ప్రదర్శిం చారు.తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో ఈ నాటక ప్రదర్శన నిర్వహించారు.వెంచర్ 2/4వ ఫేస్ లో ఈ వేడుక జరిగింది. యం. అర్జునరావు మహిశాసుర పాత్రలో తన నటనతో అబ్బురపరి చారు.సురభి వెంగమాంబ యం.శ్రీనివాస్ గాబ్రియేల్ బ్రహ్మాజీ రావు ఎమ్ ఎస్ డి చక్రవర్తి గురునాదా చారి ప్రియాంక మను ప్రియ నటనలో ప్రతిభ చూపారు.

## సలీల్ పనిగ్రాహి - అటమోసఫెర్ కోర్ గ్లోబల్ హాస్పిటాలిటీ విజన్‌ను భారత్‌లోకి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: మాల్దీవుల్లో ది ఓజన్ కలెక్షన్, అటమోసఫెర్ హెూటల్స్ రిసార్ట్స్ , కలర్స్ ఆఫ్ ఓబ్లు వంటి ప్రతిష్టాత్మక రిసార్ట్స్‌ను సృష్టించి గ్లోబల్‌గా పేరు గాంచిన అటమోసఫెర్ కోర్ సహ వ్యవస్థాపకుడు, గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పనిగ్రాహి ఇప్పుడు భారత్ వైపు అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకొని అటమోసఫెర్ కోర్ తన ప్రత్యేక హాస్పిటాలిటీ తత్వాన్ని భారత్‌లో ప్రవేశపెడుతోంది. చారిత్రక వారసత్వం, ఆధునిక నగర అభివృద్ధి, వంటకాల వైవిధ్యం, సాంస్కృతిక సంపద కలగలిపిన హైదరాబాద్, సలీల్ పనిగ్రాహి డిజైన్ ఆధారిత హాస్పిటాలిటీ విజన్‌కు సరైన వేదికగా మారుతోంది. మాల్దీవుల్లో హాస్పిటాలిటీ అనేది ఆత్మతో చేసే కళ అనే తన నమ్మకాన్ని ఆచరణలో చూపించిన సలీల్, అక్కడ టూరిజాన్ని రీడిఫైన్ చేస్తూ ఆల్-ఇన్‌క్లూసివ్ ప్లాన్స్, సస్టైనబిలిటీ, సముద్ర సంరక్షణ, డిజైన్ ఇన్నోవేషన్‌లను ముందుకు తెచ్చారు. ఇప్పుడు ఆయన దృష్టి భారతదేశంలోని లీజర్ హాస్పిటాలిటీ రంగాన్ని కొత్త దిశగా తీసుకెళ్లడంపై ఉంది. ప్రతి ప్రాపర్టీ స్థానిక సంస్కృతికి ప్రతిబింబంగా ఉండేలా. హైదరాబాద్ అనేది చరిత్ర, శిల్పకళ, వంటకాలు, సంస్కృతిఅల్ బ్యూటిఫుల్ బ్లెండ్ అయిన నగరం. మేము భారత్‌లో అందించాలనుకుంటున్న తత్వానికి ఇది ప్రతిరూపం ప్రామాణికమైన, డిజైన్‌తో నిండిన, భావోద్వేగ అనుభూతిని కలిగించే ఎస్కేప్స్ అని సలీల్ పనిగ్రాహి అన్నారు.

# నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అలయ్ బలయ్ వేడుకలు





































# పాలాస్తీనాకు మద్దతుగా రాష్ట్రవ్యాప్త నిరసనలు విజయవంతం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య 80వ వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 3 నుండి 5 వరకు జరుగుతున్న సభ ఇచ్చిన పిలుపును ప్రపంచ వ్యాపితంగా నిరసన కార్యక్రమాలు చేయాలన్న పిలుపులో భాగంగా, హైదరాబాదులోని నారాయణగూడ ఫ్లైఓవర్ కింద కేంద్ర కార్మిక సంఘాలు ఏఐటియుసి, సిఐటియు, ఎఐయుటియుసి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరిగింది. శుక్రవారం ఈ కార్యక్రమానికి ఏ ఐ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ హాజరై మాట్లాడుతూ.. మోడీ భారతదేశంలో కార్మిక వ్యతిరేక విధానాలను ఏ విధంగా అవలంబిస్తున్నాడో, పాలస్తీనా పై అమెరికా అండదండలతో ఇజ్రాయిల్ దేశం దురాగతాలు, రోజురోజుకు పెరుగుతూ కార్మిక వర్గాన్ని, ప్రజలను, బానిసలుగా మార్చుతూ అనేక వేధింపులకు, ఇబ్బందులకు గురిచేయడాన్ని ఆయన ఖండిరచారు. పాలస్తీనాలోని గాజానగరాన్ని స్వాధీనం చేసుకుని పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ, ప్రజలను కట్టు బానిసలుగా మారుస్తున్న సందర్భం మరి దారుణంగా ఉన్నదని ఆయన వాపోయారు. అమెరికా, ఇజ్రాయిల్ సేనలు ఇప్పటికే రెండు లక్షల 65 వేల మందిని క్రూరంగా హింసించి చంపేశారు అదేవిధంగా 1,50,000 మందిని ఇజ్రాయిల్, అమెరికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజాస్వామ్యవాదులను 1,50,000 మందిని కాళ్లు చేతులు విరగొట్టి క్షతగాత్రులు చేసి, ఏ పని చేయకుండా చేసినటువంటి ఇజ్రాయిల్, అమెరికా సైన్యాల విధానాన్ని కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి . సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతు, పాలస్తీన విషయంలో ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య డబ్ల్యుఎఫ్‌టియుకి సంఘీభావం తెలుపుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యవాదులు కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేసి అమెరికా, ఇజ్రాయిల్ దేశాల ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. ఇజ్రాయిల్ గాజా నగరాన్ని, పాలస్తీనా భూభాగాన్ని హస్తగతం చేసుకొని, ఆక్రమించుకొని ఖనిజసంపదను దోచుకునేందుకు అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ ట్రంప్ సహకారంతో పాలస్తీన ప్రజలపై, భూభాగంపై దోపిడి చేసేందుకు, పాలస్తీనా దేశాన్ని నామరూపాలు లేకుండా చేస్తామని అమెరికా హెచ్చరిక చేయడం, 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టి పాలస్తిన ప్రజానీకాన్ని భయభ్రాంతులకు గురి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండిరచారు. పాలస్తీన రాజ్యా ప్రాంతాన్ని ఆక్రమించుకొని యుద్ధం చేయడానికి అవసరమైన ఆహార పదార్థాలను, ఆయుధాలను చేరవేసేందుకు ఇజ్రాయిల్ పోర్టులో ఎగుమతి చేయకుండా పాలస్తీనాను ఆక్రమించుకోకుండా వేలమంది ఇజ్రాయిల్ దేశ పౌరులు ఇజ్రాయిల్ కు వ్యతిరేకంగా నిలబడటం డబ్ల్యుఎఫ్‌టియు చేసిన కృషి వల్ల గాజా పాలస్తీనులపై దాడులు ఆగాయని ఆయన అన్నారు. ఎఐయుటియుసి నాయకులు మాట్లాడుతు ,ఇది డబ్ల్యుఎఫ్‌టియు 134 దేశాలలో చేస్తున్న సేవలకు గుర్తింపునిస్తుంది అని భరత్ తెలిపారు. ఉగ్రవాద చర్యలను అమెరికా, ఇజ్రాయిల్ సైనిక చర్యలను నిలిపివేసి బెస్ట్ బ్యాంకు నుంచి సైనిక బలగాలను వెంటనే విడనాడాలని డిమాండ్ చేశారు. అక్టోబర్ మూడున తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా మండల కేంద్రాలలో రాష్ట్ర రాజధాని హైదరాబాదులో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేసి సామ్రాజ్యవాదాన్ని అంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి సీనియర్ నాయకులు వి.ఎస్.బోస్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు యం.డి.యూసుఫ్, ఎఐటియుసి రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శులు బి.వెంకటేశం, ఎన్.కరుణకుమారి, ఎఐటియుసి నాయకులు ఉమర్‌ఖాన్, లతిఫ్, ఇంద్రసేనా, ఎస్.రాజమౌళి, సిఐటియు నాయకులు జె.వెంకటేష్, ఈశ్వరరావు, ఎం.ఎన్.రెడ్డి, పాలడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలను అందజేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ప్రకటించారు.ఇంగ్లీష్ భాషలో గత 30 సంవత్సరాలుగా సీనియర్ లెక్చరర్ గా బహదూర్పురాలోని కులి కుతుబ్ షా గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రొఫెసర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, కిషన్ బాగ్ లోని సూపర్ గ్రామర్ హై స్కూల్ కరస్పాండెంట్ ముబాషీర్ మొయినుద్దీన్, అత్తాపూర్ తేజస్వినీనగర్ లోని ఎస్ ఎస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రిన్సిపాల్ కె శ్రావణి కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం 2025 ముగ్గురిని ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ కళ్యాణ చక్రవర్తి ఎంఏ,పీహెచ్‌డీ ఉస్మానియా యూనివర్సిటీలో ఆంగ్లభాషలో పట్టా పొందారు. ఎన్సిసి ఆఫీసర్గా,ఫిసికల్ డైరెక్టర్గా ఎన్నో సేవలు అందిస్తూ బెస్ట్ ఎన్సిసి ఆఫీసర్ అవార్డు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు.ప్రముఖ విద్యావేత్త గత 20 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలు అందిస్తున్న మరియు డైరెక్టర్ ఆఫ్ సూపర్ గ్రామర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ మహమ్మద్ ముబషీర్ మొయినుద్దీన్ గత 20 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవర్ అందిస్తూ విద్యార్థుల్లో శాంతి, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, ఉచిత వైద్య శిబిరాలు, జాతీయ సమైక్యత,



మతసామరస్యం మొదలగు వాటిపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నిరంతరం అవగాహన కల్పిస్తూ ర్యాలీలు సదస్సుల ద్వారా వారిని చైతన్యపరిచారు మరియు ఎన్నో అవార్డులు అందుకున్నారు.తేజస్వి నగర్ అత్తాపూర్ లోని ఎస్ ఎస్ స్కూల్ అఫ్ ఎక్సెలెన్స్ ప్రిన్సిపాల్ శ్రీమతి కే.శ్రావణి మా, ఎం ఈ డి చదివారు.ఎన్నో విద్యాసంస్థలలో గత 20 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా వృత్తి సాగిస్తూ విద్యార్థుల సంక్షేమ అభివృద్ధి కొరకు విద్యారంగంలో తన శైలిలో విద్యార్థులకు ఎదుగుదలకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఎన్నో అవార్డులు పొందారు. ఈనెల అక్టోబర్ ఆరవ తేదీ సోమవారం మాసాబ్ ట్యాంక్ లోని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఇయర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ ఛాంబర్ లో ఈ అవార్డులు ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సెక్రెటరీ ప్రొఫెసర్. శ్రీరామ వెంకటేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని శాలువా, జ్ఞాపక, పూలమాల మరియు ప్రశంసాపత్రంతో సన్మానించి అవార్డు ప్రదానం చేస్తారన్నారు.



విజయ దశమి పురస్కరించుకుని బీఆర్ ఎస్ మైనారిటీ సెల్ కార్యదర్శి హబీబుద్దీన్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్ రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. **–మల్కాజిగిరి, మేజర్ న్యూస్**

# సరదాగా దసరా!!




సావిత్రిబాయి పూలే మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దసరా బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్నం మహేందర్ రెడ్డి పవన్ కుమార్ అతిధులుగా హాజరయ్యారు. బెల్లం మాధవి ఈ వేడుకలను ఘనంగా నిర్వగించారు.– **ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

## బాపూఘాట్ మ్యూజియం హాల్‌లో బాపు విగ్రహానికి ప్రత్యేకంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బాపూఘాట్‌లోగల గాంధీ మ్యూజియం హాల్‌లోగల బాపూజీ విగ్రహానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముకుంద్‌రెడ్డి, హైదాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ,గోల్కొండ మండల తహసిల్దార్ దండు అహల్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా బాణాసంచాను నిల్వ ఉంచిన గోడౌన్‌మీద దాడులు నిర్వహించిన సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆఫ్జల్‌గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా బాణా సంచాను నిల్వ ఉంచిన గోడౌన్‌మీద తమ పోలీసులు దాడులు నిర్వహించి,ఒకరిని పట్టుకుని,అతనివద్దనుంచి సుమారు ఆరు లక్షల విలువైన వివిధ బ్రాండ్ల బాణా సంచాలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....రాజస్తాన్‌లోని జాలూర్ జిల్లాకు చెందిన మహిపాల్ సింగ్ (23),తాత్కలికంగా బేగంబజార్ కొల్సావాడిలోగల డి.ఆర్. కాంప్లెక్స్‌లో నివసిస్తున్నాడు. ఇతను ప్రమాదభరితమైన బాణా సంచాలను గృహ నివాస ప్రాంతంలోనే అక్రమంగా భారీగా బాణ సంచాలను నిల్వ ఉంచినట్లు తమ పోలీసులకు విశ్వాసనీయమైన సమాచారం అందడంతో, తమ పోలీసులు ప్రత్యేకంగా ఆఫ్జల్‌గంజ్ పోలీసులతోకల్సి గోడౌన్‌మీద దాడులు నిర్వహించి, ఓ నిందితుడిని పట్టుకుని,అతనివద్దనుంచి రెండు ఫోన్లతోపాటు సుమారు ఆరు లక్షల విలువైన వివిధ రకాల టపాసులను స్వాధీనం చేసుకుని,విచారణ నిమిత్తం అతన్ని ఆఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించినట్లు అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈదాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదాబాబు,ఎస్.ఐ.లు మధు,రామారావు,పి.సి. నయీమ్‌ఖాన్‌తోపాటు జోన్ సిబ్బంది,ఆఫ్జల్‌గంజ్ పోలీసులు పాల్గొన్నారు.

# ర్యాపిడో రైడర్ అదృశ్యం

## భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న జవహర్‌నగర్ పోలీసులు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః ఇంటి నుంచి బయటకు వెళ్లిన ర్యాపిడో రైడర్ అదృశ్యమైన సంఘటన జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్‌పెక్టర్ సైదయ్య కథనం ప్రకారం....జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని మల్కారం అరుందతి నగర్‌కు చెందిన సయ్యద్ ఆలీ హుస్సేన్ రజ్వీ (48) ర్యాపిడో రైడర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అక్టోబర్1వ తేదిన ఉదయం 8.30 గంటలకు తన భార్య జరీనా ఫాతిమాను బిట్స్ పిలాని వద్ద వదిలేసి ఇంటికి వెళ్లాడు. కాసేపు ఇంట్లో ఉన్న హుస్సేన్ రజ్వీ పిల్లలకు చెపి బయటకు వెళ్లాడు. ఇంటికి వచ్చిన భార్య తన భర్త రాత్రి అయిన ఇంటికి రాకపోడంతో ఫోన్ చేయగా స్విచ్చాఫ్ అని వచ్చింది. తన భర్త కోసం బంధువుల వద్ద, తెలిసిన వారి వద్ద , చుట్ట ప్రక్కల ప్రాంతాల్లో వె తికిన ఫలితం లేకపోయింది. దీంతో శుక్రవార ం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విజయానికి నాంది విజయదశమి

## - అమ్మవారిని దర్శించుకున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విజయానికి నాంది విజయదశమి అని, ప్రజల ఐక్యతకు నిదర్శనమే దసరా సెలబ్రేషన్స్ అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా గురువారం ఆయన, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని వినాయక్ నగర్, మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ లలోని పలు ప్రాంతాల్లో దేవీ మండపాలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, బీజేపీ నేత లతో కలిసి దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీస్సులు తీసుకు న్నారు పాత మల్కాజిగిరిలోని జీడి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ మండపాన్ని ఎంపీ సందర్శించి అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని ఆశీస్సులు తీసుకు న్నారు. అనంతరం ప్రేమ్ విజయ్ నగర్ కాల నీ, బీజే ఆర్ నగర్ లలో అమ్మవారి మండపా లను దర్శించుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఎంపీని శాలు వాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ దసరా ఉత్సవాలు సందర్భంగా దుర్గమ్మ పూజలో పాల్గొన్న భక్తులకు, మల్కాజిగిరి ప్రజలు అందరికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గం మరింత అభి వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. దశాబ్దాల కాలంగా మల్కాజిగిరి ప్రజలు ఎదుర్కొంటు న్న రైల్వే గేటు కష్టాలు ఇక తీరినట్టేనన్నారు. మల్కాజిగిరిలోని ఆర్ యుబీ, ఆర్ ఓబీ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ఏమీ లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర రైల్వే మంత్రి సహకారంతో తన విన్నపం మేరకే రైల్వే బోర్డ్ నూటికి నూరు శాతం తగిన నిధులను కేటా యించిందని ఆయన చెప్పారు. కొత్త ఏడాది (2026) ఫిబ్రవరిలో వాజ్ పేయినగర్ ఆర్ యుబీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయ ని, మిగిలిన ప్రాంతాల్లో కూడా ఆర్ యుబీ ఆర్ ఓబీ పనులన్ని దశల వారీగా ప్రారంభ మవుతాయని తెలిపారు. ఇది బీజేపీ ప్రభు త్వం ఘనతే అని ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. మల్కాజిగిరి ప్రజలకు నిరం తరం అండగా ఉంటానని, ఎలాంటి కష్టం వచ్చినా నేను, మా పార్టీ నాయకులు ఉన్నా మని భరోసానిచ్చారు దేవీ నవరాత్రి ఉత్సవా లను ఘనంగా నిర్వహిస్తున్న వారందరికి మరో మారు శుభాభినందనలు తెలియజేశా రు.అధర్మంపై ధర్మం, అన్యాయంపై న్యాయం, అసత్యంపై సత్యం గెలిచిందని దానికి ప్రతీక విజయ దశమి అన్నారు. భారతదేశంలో వివిధ సంస్కృతి, సాంప్రదాయాలు, భాషలు, పండుగలు ఉన్నాయి. కానీ దేశంలో నలు మూలల దుర్గామాతను పూజించుకోవటం దసరా పండుగ గొప్పతనమన్నారు. మన మందరం కలిసి మల్కాజిగిరి అభివృద్ధిలో భాగస్వామ్యం అవుదామని ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీకే మహేష్ ముదిరాజ్, ఆర్ కె శ్రీనివాస్, జిల్లా కోశాధికారి జీడి బాల చందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముది రాజ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ బక్క నాగరాజు,ధనుంజయ, ఓం ప్రకాష్, ఉత్సవ కమిటీ సభ్యులు చింతల మల్లేష్ గౌడ్,జీడి.సుదర్శన్ గౌడ్, శోభన్ ముదిరాజ్, సాయిగౌడ్ పాల్గొన్నారు.



## ప్రజలంతా దుర్గామాత అనుగ్రహంతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి : పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : దుర్గామాత అనుగ్రహంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్ర ప్రజలంతా దుర్గామాత అనుగ్రహంతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ ఆకాంక్షించారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టపై దసరా పర్వదినమును పురస్కరించుకొని రావణ దహనం కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ మాట్లాడుతూ చెడు పై గెలిచే విజయానికి ప్రతీకగా రావణసుర దహణం జరుపుతారని, చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ మానవాళికి ఓ సందేశం అని అన్నారు. మీరు చేసే ప్రతి కార్యం ఆ దుర్గామాత ఆశీస్సులతో విజయం చేకూరాలని, సకల శుభాలు కలగాలని ,ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని అన్నారు. అదేవిదంగా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని ,చాలా పవిత్రమైన దసరా పండుగ అని, అందరికి విజయం కలగాలని కోరుకుంటున్నానని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఆయా కాలనీల సంఘాల ప్రతినిధులు, యువకులు, మహిళలు, ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



దసరా పండుగను పురస్కరించుకొని జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్ రోడ్ నెంబర్ 2 లో గల కట్ట మైసమ్మ గ్రౌండ్లో రావణ దహన కాండ కార్యక్రమంలో పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఖైరతాబాద్ పి.విజయ రెడ్డి. కార్యక్రమంలో ఇందిరానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ యాదవ్ తో పాటు బస్తీ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్



## మహాత్మాగాంధీ పోరాట ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు : వినయ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మాగాంధీ పోరాట ఫలితమే నేడు మన మందరం అనుభవించే స్వాతంత్ర్య ఫలాలు అని వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్య క్షుడు ఎన్. వినయ్ అన్నారు. మహత్మగాంధీ156 వ జయంతి సందర్భంగా మల్కాజిగిరి గాంధీ పార్క్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వినయ్ మాట్లాడుతూ ఆనాడు బ్రిటి ష్ వాళ్ళపై రాజీలేని పోరాటం చేసి శాంతి యుత మార్గంలో భారత దేశానికి స్వాతం త్ర్యం తీసుకొచ్చారని తెలిపారు. నేను బాగుం డాలి, నా కుటుంబం బాగుండాలి అనుకోకుం డా నా దేశం బాగుండాలి నా దేశ ప్రజలు బాగుండాలి అనే నినాదంతో ధర్మం,శాంతి మార్గంలో నడిచి దేశం కోసం తన జీవితాన్నే తాగ్యం చేసిన గొప్ప మహనీయుడు మహత్మ గాంధీ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గం లో ఆయన ఆశయాల సాధనకు పాటుపడిన నాడే మనం ఆయనకు సమర్పించే నిజమైన ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కె. బి.జయహరి, మౌజెస్, తిరుపతి, యాదగిరి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మారావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ కంది శైలజ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావును మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు కంది నారాయణ, కార్పొరేటర్ కంది శైలజ, శలేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్ పేట్ డివిజన్‌లో ఉచిత నేత్ర పరీక్షా శిబిరాలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: దసరా - గాంధీ జయంతి సందర్భంగా ఏకేవై ఫౌండేషన్ ఆధ్వర్యంలో షేక్ పేట్ డివిజన్‌లో గురువారం ఉచిత నేత్ర పరీక్షా శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలలో మొత్తం 772 మందికి స్క్రీనింగ్, 484 మందికి ఉచిత కళ్లజోళ్లు అందించగా, 47మందికి కంటి ముత్యంలు (కాటరాక్ట్) ఆపరేషన్లు చేయడానికి గుర్తించారు. ఈ శిబిరాలు గుల్షన్ కాలనీ, మసీదు-ఎ-అబూబక్కర్ సమీపంలో, హకీం షా వీరాట్ నగర్, మసీదు-ఎ-ఫైజ్ ఇమామ్ సమీపంలోఐఏఎస్ కాలనీ, ప్రామిసింగ్ హైస్కూల్ సమీపంలో, టోలిచౌకి ఎక్స్ రోడ్ వద్ద ప్రభుత్వ హైస్కూల్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ ఎం. అంజన్ కుమార్ యాదవ్, పిసిసి ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్, సామాజిక సేవకుడు డా. కల్లెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ అఫ్రోజ్, మహ్మద్ ఒమర్, మహ్మద్ మక్బూల్, ఆసిఫ్, ముక్తార్ అహ్మద్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు ఈ నేత్ర పరీక్షా శిబిరాలకు విశేష స్పందన తెలిపారు.

## జనార్ధనరావుకు భాషానిలయం పురస్కారం!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ కృష్ణ దేవ రాయ ఆంధ్ర భాషా నిల యం 125వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భమగా ఏ వీ జనార్ధన రావు కు పురస్కారం ప్రధానం చేశారు.తెలుగు భాషా నిలయం పురోభివృద్ధికి కృషి చేసినందుకు ఈ అవార్డును ప్రధానం చేశారు. ఏవీ జర్ధనరావు రచయిత అనువాదకుడు సీనియర్ జర్నలిస్ట్.ఏ పీ సమాచార పౌర సందాల శాఖః లో 3దశాబ్దాల పాటు పనిచేసారు.ఆరోగ్య విద్యా శాఖ స్కూల్ హెల్త్ ప్రాజెక్టులో పనిచేసారు.భాషానిలయం సీనియర్ కార్యవర్గ సభ్యునుగా 30 ఏళు ్లగా వ్యవహరిస్తున్నారు.భాషానిలయం కార్యదర్శి టి.ఉదయవర్లు చేతులమీదుగా ఏవీ జనార్ధన రావుకు సన్మానం జరిగింది.అవార్డును ప్రధానం చేసి జనార్ధన రావు సేవలను ఉదయవర్లు కొనియాడారు.



మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని గురువారం మల్కాజిగిరి గాంధీ పార్క్ లో ఆయన విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నేత పిట్టల నాగరాజు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.
-మల్కాజిగిరి, మేజర్ న్యూస్

# గంజాయిని తరలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్టు

● రెండు కోట్ల విలువైన గంజాయిని కొబ్బరి బొండం వ్యాన్‌లో తరలించిన నిందితులు ● అరెస్టు చేసిన ఈగల్ టీమ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గంజాయిని తరలించేందుకు నిందితులు ఏన్నెన్నో జిమ్మిక్కులు చేస్తూ,చివరికి పోలీసుల చేతికి మాత్రం చిక్కిపోతున్నారు. ఈసారి నిందితులు ఏకంగా ఏవరికి అనుమానం రాకుండా కొబ్బరి బొండం డి.సి.ఎం.వ్యాన్‌లో కింద గంజాయిని ప్యాకింగ్ చేసిన పాకెట్లను వేసి,వాటిమీద ఏవరికి అనుమానం రాకుండా రాజస్తాన్‌నుంచి వ్యాన్ నిండా కొబ్బరి బొండంను నింపివేసి అక్కడినుంచి బయలుదేరి,విశాఖనగరంనుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా విశ్వాసనీయమైన సమాచారం మేరకు రాచకొండ నార్కొటిక్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో రీజినల్ నార్కొటిక్స్ కంట్రోల్ సెల్,ఖమ్మం వింగ్ ఆఫ్ ఈగల్ తెలంగాణ టీమ్ పట్టుకుని,ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్లు ఈగల్ టీమ్ అధికారులు తెలిపారు. ఈ గంజాయి తరలింపులో కేసులో రాజస్తాన్‌లోని చిత్తోర్‌ఘర్‌కు చెందిన చోటు నారాయణ లాల్ నాయక్ (34),పుష్కర్ రాజ్ నాయక్ (24),కిషన్‌లాల్ నాయక్ (35)లు అరెస్టుకాగా, మరో ముగ్గురు అయిన గంజాయి సరఫరా దారుడు శ్రీధర్ గురు,రాజస్తాన్‌లోని బీకనూర్‌కు చెందిన ఆశు, రాజస్తాన్‌కు చెందిన పరమేశ్వర్‌లు పరారీలో ఉన్నారని,ఇద్దరు రిసీవర్‌గా పనిచేసినట్లు,ఈ నిందితులనుంచి రూ. 2 కోట్ల విలువైన 401 కిలోల గంజాయి,ఐదు సెల్‌ఫోన్లు, ఐషర్ వాహనం,హుందాయ్ వెన్యూ కార్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఈగల్ టీమ్ అధికారులు తెలిపారు. ఈ కేసును ఈగల్ టీమ్ ఎస్.పి. సిహెచ్. రూపేష్ పర్యవేక్షించగా,దాడి కేసులో డి.ఎస్.పి. సిహెచ్.శ్రీధర్,డి .ఎస్.పి.రమేష్,ఇన్‌స్పెక్టర్లు విజయ్‌కుమార్,ప్రవీణ్‌కుమార్,ఎస్.ఐ.లు రవికుమార్,బి. జీవన్‌రెడ్డితోపాటు ఈగల్ టీమ్ పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లిలో ఘనంగా దసరా వేడుకలు

### పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : విజయదశమి ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి డివిజన్ లోని హుడా ట్రేడ్ సెంటర్ రామాలయంలో దసరా ఉత్సవాలను కన్నేపల్లి రామచంద్ర మూర్తి ఆశీస్సులతో ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన జమ్మి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రామాలయం ఆవరణలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన రావణాసురుడు దహనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ సంప్రదాయబద్ధంగా నిర్వహించి రావణాసురుడు దహనం చేశారు.ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎంఐజి లోని ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్ హాజరై ఉత్సహ పరిచారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ కష్టాల కడలి నుంచి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, రామాలయం ఆలయ కమిటీ సభ్యులు, ఆయా కాలనీ సంఘాల ప్రతినిధులు, భక్తులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఉత్సవ కమిటీ పన్నాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా దసరా సంబురాలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శరన్నవరాత్రులలో భాగంగా దసరా ఉత్సవ కమిటీ పన్నాల హరీష్ రెడ్డి సహకారంతో పట్లోళ్ళ సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో దసరా సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమ్య గ్రౌండ్స్ లో సంస్కృతి కార్యక్రమాలు, రావణ దహనం, బాణా సంచా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేలాదిగా ప్రజలు పాల్గొని విజయవంతం చేసారు. అనంతరం ఉత్సవ కమిటీ వ్యవస్థాపకులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ చెడుపై మంచి గెలవడం మే ఈ దసరా పండుగ అని తెలిపారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టయశ్వర్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తులసి రెడ్డి, కోటేశ్వర్ రావు, ఏనుగు వెంకటేశ్వర్ రెడ్డి, తులజరాం, జి ఏల్ రెడ్డి, రవి, సుగుణ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ఘన స్వాగతం పలికిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్ నగర పర్యటన లో భాగంగా శుక్రవారం బేగంపేట విమానాశ్రయంకు విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా కేంద్ర మంత్రివర్యులు రాజ్‌నాథ్ సింగ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా మల్కాజిగిరి ఎం.పి. ఈటెల రాజేందర్,రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్,అనిల్‌కుమార్ యాదవ్,బి.జె.పి. రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు, ఏమ్మెల్యే శ్రీగణేష్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్,జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, డి.సి.పి. రాశ్మి పెరుమల్,డిఫెన్స్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొని,కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు.



# చెడుపై మంచి సాధించిన విజయమే దసరా

### -బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : చెడుపై మంచి సాధించిన విజయమే విజయ దశమి అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. గౌతం నగర్ డివిజన్ లో బీజేపీ సీనియర్ నేత , జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రామలీల ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య



అతిథిగా హజరై మల్కాజిగిరి ప్రజలకు , నాయకులకు దసరా శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహ కులు, ఆయనను శాలువాతో సన్మానించి, మెమోంటోను ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు బండ కార్తీక రెడ్డి, వినాయక్ నగర్ డివిజన్ కార్పొ రేటర్ క్యానం రాజ్యలక్ష్మి, నేరేడ్ మెట్ డివిజ న్ కంటెస్టెడ్ కార్పోరేటర్ ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలి

### -పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమ్మవారి అనుగ్రహంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ అన్నారు.దసరా ఉత్సవాలను పురస్కరించుకొని సనత్ నగర్ డివిజనులోని హనుమాన్ దేవస్థానంలో జరిగిన కార్యక్రమాలకు ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.దేవస్థానంలోని దేవతామూర్తులు,అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను జరిపించారు.ఆలయ పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శమీ పూజ నిర్వహించి ప్రజలకు పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు.అనంతరం మాట్లాడుతూ నవరాత్రులు అమ్మవారిని భక్తి శ్రద్ధలతో ఆరాధించి వారి అనుగ్రహాన్ని భక్తులు పొందారన్నారు.ఆ అమ్మవారి చల్లని చూపులతో ప్రజలంతా ఆనందంగా జీవించాలని ప్రార్థించామన్నారు.దేవాలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులున్నారు.

### అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్.

# సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా నుండి రక్షణ కల్పించాలి : చదలవాడ సూరి

## ప్రజాస్వామ్యంలో బెదిరింపులు సరైంది కాదు : జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

## పాషా వ్యాఖ్యలు రౌడీయిజాన్ని ప్రోత్సహించేలా ఉన్నాయి.... న్యాయవాది సాదిక్ పాషా




సోమాజిగూడ/మేజర్ న్యూస్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా నుండి రక్షణ కల్పించాలని కొత్తగూడెం నియోజకవర్గం, కొత్తగూడెం పట్టణంలో మనం దినపత్రికలో జర్నలిస్ట్ గా పనిచేస్తున్న చదలవాడ సూరి కోరారు.గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏర్పడిన గుంత విషయమై 1వ తేదీన మనం పత్రికలో వార్త రాయగా అందుకు సీపీఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా కొత్తగూడెం నియోజకవర్గ ఆర్సీ ఇంచార్జీ కొండ జంపన్నకు ఫోన్ చేసి సూరిని జాగ్రత్తగా ఉండమను,మా పోరగాళ్లకు బాగా చికాకు దెంగుతుంది ఒక్కడికి,బెదిరింపుల ధోరణితో సన్మానం చేస్తామని హెచ్చరించడం చేశాడని,మమల్ని ఎందుకు రెచ్చదెంగుతారని బెదిరించినాడని తెలిపారు.నన్ను బ్లాక్ మెయిలర్ అని సంబోధించడం తీవ్ర మనోవేదనకు గురిచేసిందని ఇదే విషయమై నిన్న పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని షాబీర్ పాషా నుండి ప్రాణరక్షణ కల్పించాలని వేడుకొన్నారు.ఈ సంధర్భంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడి నుండి ఎక్కడికైనా వచ్చి బ్రతకవచ్చు అని అంతే కానీ ఇక్కడ పుట్టిన బిడ్డలను ప్రశ్నిస్తూ బెదిరింపులకు పాల్పడటం సరైంది కాదన్నారు. మేము, దళిత బిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదని,ఇప్పుడే కాదు భవిష్యత్తులో కూడా ఊరుకోబోమని తెలిపారు.ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమమనిగుర్తుచేశారు.నాయకత్వం పేరుతో ప్రజల పైన పెత్తనం చేస్తే ప్రజలు సహించరని ప్రజాస్వామికవాదులు సహించరని, రాజకీయ పార్టీలలో కొనసాగే హక్కు ఎవరికైనా ఉన్నది అని ఆ హక్కును కాలరాస్తూ మా పార్టీలోనే ఉండాలి మామాటే వినాలి మేం చెప్పినట్టే నడవాలి మా రాజ్యాంగమే ఇక్కడ నడుస్తుంది అని నిస్సిగ్గుగా చెప్పుకునే మాటలు ఇప్పటికైనా తగ్గాలని ,దళిత,గిరిజనుల జోలికి వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు.కమ్యూనిస్టు పార్టీ నాయకుడుగా కొనసాగుతూ ప్రజలందరినీ ఐకమత్యం చేయాల్సిన నాయకత్వం,మా కాళ్ళ కింద ప్రజలు బానిసల లెక్క ఉండాలని,దానికి అనుగుణంగా వారి ప్రవర్తన ఉందని,దొరలు దొరల గడీలు ఎన్నడో పోయినాయి అని ప్రజాస్వామ్యంలో దొరతనం చేయాలి అని చూస్తే గడీలలోని దొరలని ఉరికించినట్లుగా ప్రజాస్వామ్యానికి ఎవరైనా విఘాతం కలిగిస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో బుద్ధి చెప్తామని ఈసందర్భంగా హెచ్చరించారు. అడ్వకేట్ సాదిక్ పాషా మాట్లాడుతూ మనం తెలుగు దిన పత్రికలో వచ్చిన రోడ్డుపై గుంత అనే వార్త పై ఓపెన్ హార్ట్ పాలిటిక్స్ వాట్సాప్ గ్రూప్ లో ప్రజా సమస్యను అధికారుల,పాలకుల దృష్టికి తెచ్చేందుకు రాసిన కథనంపై గ్రూపులో స్పందిస్తూ గతంలో కొత్తగూడెం శాసనసభ్యులు గా పనిచేసిన జలగం వెంకట్రావుకు ఏదైనా సమస్య మీద మెసేజ్ చేస్తే పని అయ్యేది.వనమా వెంకటేశ్వరరావుకు కాల్ చేస్తే పని అయ్యేది,ఇప్పుడు పత్రికల్లో వచ్చినా,సోషల్ మీడియాలో మొత్తుకున్నా పని జరగడం లేదు అని పోస్ట్ చేస్తే,ఆడియో కాల్ లో ఎవడో పనికి మాసినోడు జలగం వెంకట్రావు ఉంటే పని అయ్యేది అని అంటున్నాడు,ఇప్పుడు పోయి జలగం వెంకట్రావు తో గుంత పూడించుకోమని చెప్పు అని అనడం అధికార గర్వానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు.ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతులను షాబీర్ పాషా నొక్కుతున్నాడని,అధికారం శాశ్వతం కాదు అనే నిజాన్ని షాబీర్ పాషా గమనించాలి అని తెలిపారు.నియోజకవర్గ ప్రజలు ఓటుతో ఇచ్చిన అధికారాన్ని తిరిగి అదే ఓటుతో తీసుకుంటారని, హిట్లర్ లాంటి నియంతలే కాలగర్భంలో కలిసిపోయారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మొగిలిపాక మురళి,ఈసం మురళి తదితరులు పాల్గొన్నారు.

# సత్కారం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఇటీవల వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు జన్మ దిన సందర్భం గా ఆయన అభిమానులు గాయనీ గాయకులు స్వర్ణ కంకణం సత్కారం చేశారు శుక్ర వారం త్యాగరాయ గానసభ లోని లలిత కళా వేదిక పై స్వర రాగ ప్రవంతి నిర్వహణ లో స్వర్ణ కంకణ బహుకరణ కు తోడ్పడిన గాయనీ గాయకులు సంగీత విభావరి జరిగింది ప్రముఖ గాయకులు బాల కామేశ్వర రావు, వినోద్ బాబు ,శివ రామ కృష్ణ, సురేఖ శ్రీ దేవి గీతాంజలి తదితర పాతిక పైగా వై ఎస్ రామ కృష్ణ నిర్వహణలో గాయనిగాయకులు విభావరిలో పాల్గొని శ్రావ్య గానం తో శ్రోతల్ని రంజింప జేశారు ఈ సందర్భం గా జరిగిన సభా కార్యక్రమంలో వంశీ రామరాజు గాయని గాయకులు ను సత్కరించి మాట్లాడారు సామాజిక సేవ లక్ష్యం గా గత నలభై ఏళ్ళ పైగా వికలాంగుల పిల్లల ఆశ్రమం స్థాపించి వారికి వసతి విద్య ఆహారం అందిస్తూ ఉపాధి అవకాశం కల్పించానని చెప్పారు సామాజిక సేవ చింతనతో వున్న తన పై అభిమానం తో జన్మ దిన సందర్భం గా స్వర్ణ కంకణం బహుకరించారు అని దీని విలువకు తగ్గ ధనం వాగ్నెస వృద్ధాశ్రమం కు అందిస్తాను అని ప్రకటించారు

## శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలో జరిగిన రావణ దహనం కార్యక్రమంలో పాల్గొన్న వి.శ్రీహరి-వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పాతబస్తీ ఉప్పుగూడ ఆశోక్‌నగర్‌లోగల చారిత్రాత్మకమైన శ్రీ లక్ష్మి నర్సింహ్మస్వామి దేవాలయం ప్రాంగణంలో దసరా పండుగ సందర్భంగా రావణ దహనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో ఆలయ కమిటీ చైర్మన్ వి. శ్రీహరి,వైస్ చైర్మన్ వర్కల సత్యనారాయణ,కార్యదర్శి వి. ముఖేష్,కోశాధికారిణి కె.కరుణలు పాల్గొని రావణ దహన కార్యక్రమాన్ని తిలకించారు. ఇదిలా ఉండగా ఇక్కడి ఆలయంలో ప్రతి ఏటా దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించే శ్రీదుర్గా మాత అమ్మవారి విగ్రహన్ని కమిటీ వైస్ చైర్మన్ వర్కల సత్యనారాయణ స్వయంగా తన సొంత డబ్బులతో విగ్రహన్ని అందజేస్తుంటారు. ఈ సందర్భంగా వి.శ్రీహరి,వర్కల సత్యనారాయణ,ముఖేష్,కె.కరుణలు మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా ఆలయ ప్రాంగణంలో రావణ దహనం కార్యక్రమాన్ని పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నామని వారు చెప్పారు. ఈ సందర్భంగా వారు రావణ దహన కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేకంగా జమ్మి ఆకు ఇచ్చి,ఒకరినొకరు ఆలింగనం చేసుకుని,దసరా పండుగ శుభకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు నాగరాజు,నర్సింహస్వామి, కాంగ్రెస్ పార్టీ నేత పులి జగన్,మజ్లీస్ పార్టీ నేత దినేష్,నర్సింగ్‌రావు, రాజేష్ వాల్మీకి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ అహింసా దినోత్సవం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతి (ప్రపంచ అహింసా దినోత్సవం) లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా.. గాంధీజ్ఞాన్ ప్రతిష్ఠాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో.. ఎల్ బి స్టేడియంలోని బాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో.. అక్టోబర్ 02 న ఘనంగా నిర్వహించబడ్డాయి.ప్రతిభామూర్తులైన కొందరికి శాంతి బహుమతులు, సన్మానం జరిగింది. ట్రినిటీ సంస్థల సహకారంతో వండర్ బుక్ ఆఫ్ రికార్డుగా 5156 గాంధీ విగ్రహాల ప్రదర్శన జరిగింది. గాంధీ ఇంగ్లీషు మీడియం పాఠశాల, చండూర్ సహకారంతో 156 చరఖాల ప్రదర్శన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ లో చేరింది. విద్యార్థులచే యోగా ప్రదర్శన, మల్కంబ్ ప్రదర్శన జరిగింది. గాంధీ జీవితంలో ముఖ్య ఘట్టాల చిత్ర ప్రదర్శన, గాంధీ పుస్తక ప్రదర్శన జరిగింది. గాంధీ సంస్థలు నిర్వహించిన ప్రతిభా పోటీ పరీక్షలలో విజేతలుగా నిలిచిన 24 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000/- రూపాయల నగదు బహుమతులు అందించడం జరిగింది. భారతరత్నాలైన మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి లకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ,గాంధీజ్ఞాన్ ప్రతిష్టాన్,చైర్మన్, డా.గున్న రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు.గాంధీ సంస్థల ప్రధాన కార్యదర్శి, డా.యానాల ప్రభాకర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్య వైశ్య కమీషన్ చైర్ పర్సన్, శ్రీమతి కల్వ సుజాత, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ హాజరయ్యారు.గాంధీ




జ్ఞాన కేంద్రాలు, సమన్వయ కర్త గాంధారి ప్రభాకర్, స్వర్ణోత్సవాల కమిటీ, చైర్మన్ నేరేళ్ళ మాల్యాద్రి, వైస్ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, బొంతు రామ్మోహన్, సుస్థిర జ్ఞాన సదస్సుల కన్వీనర్ జల్దా విశ్వనాథ్ కుమార్, సలహాదారులు కొమరాజు లక్ష్మణరావు, సినీరంగ ప్రముఖులు, బెలిజా అందాల పోటీ విజేతలు, సేవాదళ్ బృందం సభ్యులు, సాంబ శివరావు, వేణుగోపాల్ , విద్యార్థులు, వారి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పోరేటర్లు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః దసరా పండుగ సందర్బంగా మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దంపతులకు జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పోరేటర్లు ఆలూరి సంగీతరాజశేఖర్, సంగారెడ్డి శారథమనోధర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు మేకల అయ్యప్ప, డాక్టర్ రాజశేఖర్, బండి నవీన్‌గౌడ్‌లు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారంం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.





వెంగళ రావు నగర్ కాలనీ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో జరిగిన కార్యక్రమములో మహాత్మా గాంధీ కి నివాళులర్పిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ ( సమగ్ర శిక్ష) డైరెక్టర్ పి.రాధ రెడ్డి, ఏఐసిసి కో ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి తదితరులు

**- అల్లాపూర్, మేజర్ న్యూస్**

సూర్య
www.suryaa.com



# ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో రూ.10143 కోట్ల

## అత్యుత్తమ ఆదాయాన్ని నమోదు చేసిన దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : దక్షిణ మధ్య రైల్వే 2025 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ మధ్య కాలంలో అత్యుత్తమంగా రూ.10143 కోట్ల స్థూల ఆదాయాన్ని , సరుకు రవాణా రంగంలో 71.14 మిలియన్ టన్నులను, సరుకు రవాణాలో రూ.6635 కోట్ల ఆదాయాన్ని, ప్రయాణీకుల విభాగం నుండి రూ.2991 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో సరుకు రవాణా, ప్రయాణీకుల విభాగాలలో అత్యుత్తమ పనితీరును కనబరిచింది. జోన్ 2025 ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు రూ.10143 కోట్ల స్థూల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది 2024-25లో నమోదైన మునుపటి అత్యుత్తమ ఆదాయమైన రూ 9966 కోట్ల కంటే 1.7శాతం ఎక్కువ. ఈ కాలంలో రూ.2991 కోట్ల ప్రయాణీకుల ఆదాయం మరియు రూ.6635 కోట్ల సరుకు రవాణా ఆదాయం దీనికి దోహదపడింది. అదేవిధంగా జోన్ మునుపెన్నడూ లేని విధంగా సరుకు రవాణాలో 71.14 మిలియన్ టన్నుల సరకు లోడింగ్‌ను సాధించింది. ఇది 2024-25లో లోడ్ చేయబడిన 67 మిలియన్ టన్నుల మునుపటి ఉత్తమ సరుకు రవాణా లోడింగ్ కంటే 6 శాతం ఎక్కువ.దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది అసాధారణ సమిష్టి కృషి, అన్ని విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం ఫలితంగా రికార్డు స్థాయి పని తీరును సాదించగలిగింది. జోన్లోని ప్రస్తుత సరుకు రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూనే, సరుకు రవాణా విభాగంలో నూతన పంథాలను ప్రవేశపెడుతున్నారు. ఈ దిశలో నిరంతర ప్రయత్నం ఫలితంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 6 నెలల్లో జోన్ 71.14 మిలియన్ టన్నుల సరుకు రవాణా వస్తువులను రవాణా చేయడం ద్వారా అత్యుత్తమ సరుకు రవాణాను నమోదు చేసింది. ఇదే కాలంలో గత సంవత్సరంలోని సరుకు రవాణా కంటే ఇది 4.13 మిలియన్ టన్నులు ఎక్కువ (67 మిలియన్ టన్నులు ). ఇనుప ఖనిజం, ఉక్కు కర్మాగారాలకు ముడి పదార్థాలు, సిమెంట్ మొదలైన వస్తువుల లోడింగ్ పెరగడం వల్ల సరుకు రవాణాలో మెరుగుదల ప్రధానంగా ఉంది. అదే సమయంలో, వీలైనంతవరకు అవసరమైన చోట ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టడానికి మరియు నడపడానికి జోన్ ప్రయాణీకుల రవాణా ధోరణులను నిరంతరం పర్యవేక్షిస్తోంది. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పాటు ప్రవేశపెట్టిన రైళ్లు మంచి ఆదరణతో నడుస్తున్నాయి. డిమాండ్, సాధ్యాసాధ్యాలు ఉన్న చోట జోన్ అదనపు కోచ్ లతో రైళ్లను నడుపుతోంది, ప్రత్యేక రైళ్ల నిర్వహణకు అదనంగా దీని వలన వెయిట్‌లిస్ట్ లోనున్న ప్రయాణీకులకు ఉపయోగపడుతోంది . ప్రయాణీకుల ఆదాయం పరంగా, ఈ కాలంలో జోన్ రూ. 2991 కోట్ల ఆదాయాన్ని సాధించింది. ఇది గత సంవత్సరం గడించిన రూ. 2909 కోట్ల కంటే 2.8 శాతం అధికం. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ అద్భుతమైన ఆదాయాలను సాధించినందుకు సంతృప్తి వ్యక్తం చేస్తూ దక్షిణ మధ్య రైల్వే బృందాన్ని అభినందించారు. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఉత్తమ పనితీరును సాధించడానికి అన్ని డివిజన్లు ప్రధాన కార్యాలయాల సిబ్బంది, అధికారులు ఇదే స్ఫూర్తితో ఒకే వేగాన్ని కొనసాగించాలని ఆయన సూచించారు.

## గ్రీస్‌లో ఉద్యోగ అవకాశాలను యువత పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ. వందన

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గ్రీస్‌లో ఉద్యోగ అవకాశాలను ఆసక్తి,అర్హత కలిగిన యువత పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఏ. వందన ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్,తెలంగాణ ప్రభుత్వ కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగారాల శాఖల సంయుక్తం కింద ఒక రిజిస్టర్ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీ అని, తెలంగాణనుంచి అర్హత కలిగిన స్కిల్డ్,సెమీ స్కిల్డ్ కార్మికులకు విదేశీ పేస్‌మెంట్స్‌ను సులభతరం చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయస్సు 21-35 సంవత్సరాలలోపు ఉండాలని,సంబంధిత రంగంలో కనీసం 2-3 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని,ఆలాగే ఆంగ్ల భాష తెలిసిఇ ఉండాలని,పోస్టులు,జీత భత్యాలు,అర్హతలు తదితర వివరాలు సంబంధిత సైట్ ద్వారా తెలుసుకోవాలన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ రెజ్యూమ్స్‌ను" టోమ్‌కామ్ డాట్ రెజ్యూమ్ ఏట్‌ది రేట్‌ఆఫ్ జీ మెయిల్ డాట్ కామ్ "అనే మెయిల్‌కు పంపించాలన్నారు. మరిన్ని వివరాలకోసం టోమ్‌కామ్ నెం.9440048500,9440051452 అనే నెంబర్లను సంప్రదించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఏ. వందన ఓ ప్రకటనలో కోరారు



చంపాపేట్ డివిజన్ మాధవ నగర్ కాలనీ వాస్తవ్యులు హై కోర్టు న్యాయవాది బి ఎ ప్రకాష్ రెడ్డి అనిత దంపతులు విజయదశమి పర్వదినం సందర్భంగా బైరామల్ గూడ గండమ్మ ఆలయంలో అమ్మవారికి వెండి కిరీటం సమర్పించటమైనది. ఈ సందర్భంగా ఆలయం ఛైర్మన్ ప్రవీణ్ గౌడ్ వీరిని సత్కరించి అమ్మవారి అనుగ్రహం వీరి కుటుంబం పై ఎల్లప్పుడూ ఉండాలని ఆ అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ,ప్రణవ్ రెడ్డి , భక్తులు పాల్గొన్నారు..... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ ...**

## జాతిపితకు ప్రత్యేకంగా నివాళులు అర్పించిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ-రాష్ట్ర సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతిని పురస్కరించుకుని బాపూఘాట్‌లోగల బాపూజీ సమాధివద్ద రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,టి.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డి.జి.పి. శివధర్‌రెడ్డి,పి.సి.సి. అధ్యక్షులు బి.మహేష్‌కుమార్‌గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు,ఏమ్మెల్సీలు పి. మహేందర్‌రెడ్డి,అద్దంకి దయాకర్,బి.సి. కమీషన్ చైర్మన్ నిరంజన్,డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,రాష్ట్ర పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,అడిషనల్ సి.పి. తాఫ్సిర్ ఏక్బాల్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొని సమాధివద్ద పుష్పగుచ్ఛం ఉంచి బాపూజీకి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ మ్యూజియం హాల్లో ప్రత్యేక సర్వ మత ప్రార్థనల్లో వారు పాల్గొన్నారు. ఆ తర్వాత బాపూజీ విగ్రహంవద రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డి.జి.పి. శివధర్‌రెడ్డి,పి.సి.సి. అధ్యక్షులు బి.మహేష్‌కుమార్‌గౌడ్,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు,ఏమ్మెల్సీలు పి. మహేందర్‌రెడ్డి,అద్దంకి దయాకర్,బి.సి. కమీషన్ చైర్మన్ నిరంజన్,డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి,మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు,నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,రాష్ట్ర పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ క్రాంతి వల్లూరి,అడిషనల్ సి.పి. తాహెర్ ఏక్బాల్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొని సమాధివద్ద పుష్పగుచ్ఛం ఉంచి బాపూజీకి ఘనంగా నివాళులు అర్పించారు పుష్పగుచ్ఛాలు చల్లి ప్రత్యేకంగా నివాళులు అర్పించారు.

## అల్లాపూర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





అల్లాపూర్, మేజర్ న్యూస్ : భారత జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ లో ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవరింటి మస్తాన్ రెడ్డి, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో గాయత్రి నగర్ సెంటర్ లోనీ గాంధీ విగ్రహం దగ్గర వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు జమీల్ భాయ్, యూత్ జనరల్ సెక్రటరీ వేణు, ఇర్ఫాన్, చెల్లయ్య, ఆది నారాయణ, కురుమన్నా, అబ్దుల్లా, అహ్మద్ తో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాడిసన్ బ్లూ ప్లాజా బంజారాహిల్స్ హొటల్‌కు ప్రతిష్టాత్మకమైన "పర్యాటక విశిష్టత అవార్డు - 2025" ప్రదానం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాడిసన్ బ్లూ ప్లాజా బంజారాహిల్స్ హొటల్‌కు తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన "పర్యాటక విశిష్టత అవార్డు %-% 2025" లభించింది. ఈ అవార్డును క్లాసిఫైడ్ హొటల్స్ %-% 5 స్టార్ కేటగిరీ లో వరల్డ్ టూరిజం డే సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన వేడుకలో ప్రదానం చేశారు. హొటల్ తరపున ఈ గౌరవాన్ని దక్షిణ భారత ప్రాంతీయ జనరల్ మేనేజర్ సందీప్ జోషి మరియు సేల్స్ %ఁ% మార్కెటింగ్ డైరెక్టర్ రాజర్షి భట్టాచార్జీ స్వీకరించారు. ఈ సందర్భంగా సందీప్ జోషి మాట్లాడుతూ, "ఈ అవార్డు తమ బృందం అంకితభావం, తమ అతిథులకు అత్యున్నత స్థాయి అతిథి సత్కారం అందించాలనే కృషికి గుర్తింపు అని అన్నారు. తెలంగాణ పర్యాటక రంగ అభివృద్ధికి తమ వంతు కృషిని కొనసాగిస్తాం" అని తెలిపారు. ఈ పురస్కారం రాడిసన్ బ్లూ ప్లాజా బంజారాహిల్స్‌ను హైదరాబాద్‌లో ఒక ప్రముఖ లగ్జరీ డెస్టినేషన్‌గా నిలబెట్టడమే కాకుండా, దీని విశిష్టమైన వసతి సౌకర్యాలు, రుచికరమైన వంటకాలు, విశిష్ట ఆతిథ్యాన్ని మరోసారి చాటిచెప్పిందన్నారు.



బోరబండలోని వినాయక రావు నగర్, బస్ స్టాప్ వద్ద దసరా సంబరాలలో భాగంగా నిర్వహించే రావణ దహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఎమ్మెల్సీ విజయశాంతి మరియు బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటి మేయర్ మహమ్మద్ బాబా ఫసియుద్దీన్ హజరై జమ్మి పూజా అనంతరం రావణ దహనం చేసి, పాలపిట్ట చూపించి దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ముస్తఫా, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, డివిజన్ అధ్యక్షులు బండారి అశోక్, బస్తీ అధ్యక్షులు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.
**- బోరబండ, మేజర్ న్యూస్**

# నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు

## జమ్మి చెట్టుకు పూజలు... వైభవంగా రావణ దహన కార్యక్రమం.. వేడుకల్లో వేల సంఖ్యలో ప్రజలు





రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. నవయువ నిర్మాణ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రజా నాయకులు నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతీ యేడు నిర్వహించు రావణ దహన వేడుక ఈ సంవత్సరం సైతం అంగరంగవైభవంగా జరిగింది. డివిజన్ పరిధిలోని కార్మికనగర్‌లో శుక్రవారం జరిగిన విజయదశిమి సంబురాల్లో వెయిల సంఖ్యలో ప్రజలు పాల్గొని రావణ దహనం వీక్షించి తరించారు. అనంతరం ఒక్కరిఒక్కరు అలయ్‌బలయ్ తీసుకుంటు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు విజయదశిమికి ముఖ్య ఘట్టం అయిన జమ్మి చెట్టుకు నవీన్ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజా సేవలో ఉండాలన్న సంకల్పముతో 20 యేండ్లుగా వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం నాకు తృప్తినిస్తుంది. కాంగ్రేస్ అంధిస్తున్న ప్రజా పాలనలో పేదమధ్య తరగతి ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేయడం అలాగే గత 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో కుంట పడిన రాష్ట్ర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగు కార్యచరణ రూపొంధించుకొని ఆ దిశగా ముందుకు సాగుతున్నారు. ప్రజా సంక్షేమమే ముఖ్య ఎజండగా చూస్తు పాలన అందిస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వానికి మనమంతా అండగా ఉండాల్సిన అవసరముందని ప్రజలకు సూచిస్తు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో

# మీషో మెగా బ్లాక్ బస్టర్ సేల్ 2025 కొత్త రికార్డులు

అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రముఖ ఈకామర్స్ సంస్థ మీషో తమ మెగా బ్లాక్ బస్టర్ సేల్ 2025లో కొత్త రికార్డులు నమోదు చేసింది. ఈ విషయమై సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ తమ కస్టమర్లు, విక్రేతలు, బ్రాండ్ల భాగస్వామ్యంతో సేల్ ను విజయవంతంగా ముగించామన్నారు. సాంకేతికత,స్థోమత,నమ్మకం పండుగ వాణిజ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో తమ సేల్ ప్రత్యక్షంగా చూపిందన్నారు. తుమకూరు నుంచి బావ్లా వరకు, విశాఖపట్నం నుంచి ఢిల్లీ వరకు దేశంలోని తమ భాగస్వామ్య దుకాణదారుల అభివృద్ధి ప్రయాణానికి ఇది దోహదపడిందన్నారు. ఈ ఏడాది 206 కోట్ల కస్టమర్లు మీషో యాప్ వేదికను సందర్శించారన్నారు. దుకాణదారులు వేదికపై 117 మిలియన్ గంటల సమయానికి పైగా గడిపారన్నారు. ప్రీపెయిడ్ లావాదేవీలు 57శాతానికి పెరిగాయని వివరించారు. కుర్తీలు,ఆభరణాలు 97శాతం విక్రయాలు జరిగాయన్నారు. క్రీడల్,ఫిట్నెస్ 86శాతం,ఆరోగ్యం,వెల్నెస్ నిత్యావసరాలు 69శాతం,పుస్తకాలు 66శాతం పెరుగుదలను నమోదు చేశాయని వెల్లడించారు. వినియోగదారులకు తాము మరింత చేరువవుతున్నాం అనడానికి ఇదొక సంకేతామని ఆనందం వ్యక్తం చేశారు.

# శ్రీరాజరాజేశ్వరి దేవి మాతా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన జియాగూడలోని శ్రీమహంకాళి అమ్మవారు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: జియాగూడలోని శ్రీ మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో అమ్మవారు ప్రత్యేకంగా శ్రీమహిషార మర్దిని మాతా అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజ కార్యక్రమాలు అప్పారావు శాస్త్రి పంతులు,దేవాలయ అర్చకులు భరద్వాజ్ పంతుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిరోజు అమ్మవారి ఆలయంలో ఉదయం 6.00 గంటలకు పంచామృత అభిషేకం,హోమం,హారతి, సాయంత్రి 6.30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన,అఖండ హారతి,పల్లకి సేవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సాయంత్రం అమ్మవారి ఘటాలను ఆలయ కమిటీ ప్రతినిధులందరుకల్సి మీరాలంట్యాంక్‌లో నిమజ్జనం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు భరద్వాజ్ పంతులు ఆధ్వర్యంలో మహా హారతి కార్యక్రమం జరిగింది. అనంతరం భక్తులందరు అమ్మవారిని దర్శించుకుని,అమ్మవారికి జమ్మి ఆకును సమర్పించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఒకరినొకరు జమ్మి ఆకును ఇచ్చుకుని,దసరా పండుగ శుభకాంక్షలు చెప్పుకున్నారు.

# రసాయన శాస్త్రంలో చీమలపాటి వీఏ శశికళకు పీహెచ్‌డీ



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని చీమలపాటి వీఏ శశికళ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ఎస్జిఎల్టి 2 నిరోధకం అయిన కెనాగ్లిఫ్లోజిన్, యాంటీ-ఆండ్రోజెన్ అయిన అబిరాటెరోన్ అసిటేట్, వాటి సంబంధిత పదార్థాల సమర్థవంతమైన సంశ్లేషణ'పై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అన్నాప్రగడ రత్నమాల శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ శశికళ అధ్యయనంలో గ్లిఫ్లోజిన్ కెమిస్ట్రీ, అబిరాటెరోన్ అసిటేట్ ముఖ్యాంశాలుగా తెలిపారు. మొదటి పద్ధతిలో 17 గ్లిఫ్లోజిన్ ఉత్పన్నాల కోసం సింథటిక్ వ్యూహాల సమగ్ర సమీక్ష, ఇందులో కెనాగ్లిఫ్లోజిన్ సంశ్లేషణ కోసం ఒక వినూత్నమైన, సమర్థవంతమైన పద్ధతి అభివృద్ధి, ఔషధ ఆవిష్కరణలో ఆచరణాత్మక పద్ధతులను మెరుగుపరుస్తుందని వివరించారు. ఇక అబిరాటెరోన్ అసిటేట్ అధ్యనంలో, అధునాతన 2డీ, 3డీ స్పెక్ట్రల్ పద్ధతులను ఉపయోగించి ఎనిమిది యూఎస్పీ జాబితాతో ఏపీఐ సంబంధిత మలినాలకు చెల్లుబాటయ్యే ఫ్రేమ్ వర్క్ తో పాటు, భారీ సంశ్లేషణకు పర్యావరణ అనుకూల, ఖర్చు-సమర్థవంతమైన, నాణ్యత ఆధారిత విధానం రూపొందించినట్టు తెలిపారు. ఈ పరిశోధనలు ఔషధ సంశ్లేషణలో స్థిరమైన, ఖచ్చితమైన, వినూత్న విధానాల యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావిస్తోందన్నారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు డాక్టర్ వీఏ శశికళను అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బేగంపేట విమానాశ్రయంలో కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : జీటో కనెక్ట్ ఎగ్జిబిషన్ కోసం హైదరాబాద్‌కు చేరుకున్న రాజ్‌నాథ్ సింగ్‌కు బేగంపేట ఎయిర్‌పోర్టులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వాగత కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బిజెపి చేపట్టే కార్యక్రమాలలో పాల్గొనడంతో పార్టీని మరింత ప్రజలలోకి తీసుకుపోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్వాగత కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. బిజెపి చేపట్టే కార్యక్రమంలో పాల్గొనడం పార్టీని మరింత ప్రజలలోకి తీసుకెళ్లడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.



# మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాకు.. దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : విజయదశమి సందర్భంగా శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాని జూనియర్ ఆర్టిస్ట్ జానీ మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా జానీకి సాయిబాబా నూతన వస్త్రాలు అందించి పండుగ కానుక అం దజేశారు. అదేవిధంగా గచ్చి బౌలి డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సాయిబాబాను కలిసి మర్యాద పూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# చందానగర్ గౌతమి నగర్‌లో ఘనంగా దసరా వేడుకలు



చందానగర్,మేజర్ న్యూస్ : విజయ దశమి సందర్భంగా గౌతమి నగర్ వినాయక ఉత్సవ సమితి, కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గౌతమీ నగర్ మున్సిపల్ పార్క్ లో జమ్మి చెట్టుకు సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిప్రపత్తులతో శమీపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎలభద్రి శివరాజయ్య, అసోసియేషన్ సభ్యులు ఆదిశేషయ్య, దామోదర్ గౌడ్, సాంబశివరావు, సంజీవరెడ్డి, దశరథ్, వెంకటేశ్వర్లు, వెంకట్, రంగనాథ్ మరియు వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు తనవ్, నవీన్, హరి, కార్తీక్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# అలకాపురిలో ఆకట్టుకున్న పాండవోద్యోగము పౌరాణిక పద్య నాటక ప్రదర్శన

## ఆహుతులను అలరింపచేసిన కళాకారుల నాటక ప్రదర్శన





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా దసరా పండుగను పురస్కరించుకొని అలకాపురి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దేవాలయం శృంగేరి మఠం అలకాపురి శ్రీ చోడేశ్వరి కళా మండలి వారు తెలంగాణ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారి సౌజన్యంతో పాండవోద్యోగము పౌరాణిక పద్య నాటకంలోని శయన దృశ్యం ప్రదర్శన అలకాపురిలోని శ్రీ శృంగేరి మఠం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో జరిగింది. బుధవారం జరిగిన ఈ నాటక ప్రదర్శనకు కాలనీల వాసులు విశేషంగా హాజరై ప్రదర్శనను తిలకించి ముగ్ధులయ్యారు. నాటకానికి ఎటకూరి కృష్ణబ్రహ్మానందం సహకారం అందించగా, కిషోర్ రంగస్థల అధ్యక్షులు పుట్రేవు నీలకంఠేశ్వర్‌రావు, డా. ఆనందము, కూచిమంచి సూర్యనారాయణమూర్తి, ఉన్నవ గిరిధర్‌రావు, ముఖ్య అతిథి పొత్తూరి సుబ్బారావు, డా. ఆనందం, నాగేపల్లి మల్లికార్జునుడు, కూచిమంచి సూర్యనారాయణమూర్తిలు హాజరయ్యారు. నాటక ప్రదర్శనలో దుర్యోదునుడుగా ఎన్. రామారావు, అర్జునుడుగా నారాయణస్వామి, శ్రీ కృష్ణుడుగా మల్లాది వెంకటరమణ లు నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ప్రదర్శనకు సంగీతం పులిగడ్డ మంగపతిరావు, మేకప్ సురభి కళ్యాణిలు అందించారు. నాటక ప్రదర్శనకు సహకారం అందించిన నటుడు మల్లాది వెంకటరమణను ముఖ్య అతిథులు మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరాలయంలో వైభవంగా ముగిసిన 25వ వార్షిక బ్రహ్మోత్సవాలు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధి జనప్రియ కాలనీ చింతల్‌కుంటలోని శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో 25 వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. ఉత్సవాలలో భాగంగా మహాపూర్ణాహుతి, చక్రస్నానం, సప్తావర్ణములు, ద్వాదశ ఆరాధనలతో విశేషంగా హాజరైన భక్తుల మధ్య ముగింపు ఉత్సవం ఘనంగా జరిగాంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ పి.వి నరసింహారావు, పవన్‌కుమార్‌గుప్తా, సురేంద్ర కులకరిణ, సాంబశివరావు, శంతశ్రీ, విజయలక్ష్మి, సావిత్రి, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.



# యాదాద్రి పంచవటి వన ప్రతిష్టలో పాల్గొన్న కృష్ణాదిశేషు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఈసిజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ హేవగ్రీవ స్వామి దేవాలయ ప్రాంగణం యాదాద్రిలో జరిగిన పంచవటి వన ప్రతిష్ట కార్యక్రమంలో ప్రముఖ వాస్తు నిపుణులు ఎఫ్‌సిఐ విశ్రాంత ఉన్నతాధికారి కృష్ణాదిశేషు పెంటపాటి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదాద్రి ప్రధాన అర్చకులు చేతుల మీదుగా మొక్కను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వృక్షజీవి డా. మార్కండేయులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా అమ్మవారి శోభాయాత్ర

## -ఆటాపాటలతో ఆకట్టుకున్న మహిళలు -భక్తులకు కనువిందుగా నిమజ్జనం





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 03)ః దేవిశరన్నరాత్రి ఉత్సవాల్లో భాగంగా చేవెళ్లలోని రచ్చబండ వద్ద నెలకొల్పిన దుర్గామాత అమ్మవారికి 11రోజుల పాటు నియమనిష్టాలతో పూజలు చేసి భక్తిని చాటుకున్నారు. దసరా పర్వదినం సందర్భంగా గురువారం అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. శోభయాత్రలో ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు బతుకమ్మ, కోలాటాలతో ఆకట్టుకున్నారు. శోభాయాత్రలో చిన్నారుల ప్రత్యేక నృత్య ప్రదర్శన, అమ్మవారి వివిధ రూపాల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం అమ్మవారు ధరించిన చీరలను వేలం పాటలో దక్కించుకునేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో పోటీపడ్డారు. అమ్మవారి చీరను దక్కించుకోవడం తాము అదృష్టంగా భావిస్తామని, ఏడాదిపాటు సంతోషాలతో వర్ధిల్లుతామని భక్తుల నమ్మకం. సాయంత్రం వరకు అమ్మవారి ఊరేగింపు సాగింది. చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి పుష్కరిణి(గుండం)లో నిమజ్జనం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతీకృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ శైలజాఆగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు మంగలి యాదగిరి, సున్నపు ప్రవీణ్,ప్రశాంత్, వడ్ల అనంద్, చిన్నెంకి శ్రీనివాస్, సాలె రవి, ప్రవీణ్‌చారి, మహేష్‌చారి,పొట్ట దయాకర్ గ్రామస్థులు భోజిరెడ్డి, అర్థ శేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండలంలోని గుండాల గ్రామంలో దుర్గామాత అమ్మవారి చీరలు వేలం రూ.9లక్షల 67వేలు పలికింది. కేసారం, పామెన, అల్లవాడ, దామరిగిద్ద, మల్కాపూర్, గొల్లగూడ గ్రామాల్లోని దుర్గామాత అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి చేవెళ్ల గుండంలో నిమజ్జనం చేశారు.

# త్రిశక్తి దేవాలయ కమిటి వారిచే రావణ దహనం కార్యక్రమం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హరిహరపురం కాలనీలోని త్రి శక్తి దేవాలయం కమిటి వారి ఆధ్వర్యంలో రావణ దహనం కార్యక్రమం, షమీ పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉత్సవ కార్యక్రమంలో కాలనీల వాసులు విశేషంగా పాల్గొన్నారు.

# నూతన డిజిపి శివధర్‌రెడ్డికి సంరెడ్డి భుజంగరెడ్డి, బూడిద నందారెడ్డి శుభాకాంక్షలు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ నూతన డిజిపి గా నియమితులైన బత్తుల శివదర్‌రెడ్డిని వారి స్వగ్రామం పెత్తుళ్ల గ్రామలో గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగరెడ్డి, తెలంగాణ స్టేట్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బూడిద నందారెడ్డి, నాయకులు బూడిద రాంరెడ్డి, విజయ్ అగర్వాల్, నాదేండ్ల తిరుపతిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు డిజిపిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు.

# కొండాపూర్ ఆనంద్ నగర్‌లో... కనక దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం



మాదాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ ఆనంద్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిషాసురమర్ధిని శ్రీ కనక దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాలు, మంత్రోచ్చారణల మధ్య దేవి ప్రతిష్ఠాపన శోభాయమానంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





సీతాఫలమండి, మేజర్ న్యూస్: మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన లష్కర్ జిల్లా సాధన సమితి.

## మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు తో ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి బేటి

### బీసీ ఉద్యమంపై సుదీర్ఘ చర్చలు

### బీసీ ఉద్యమానికి సహకరిస్తానని ఐఏఎస్ అధికారి పరికపండ్ల నరహరి హామీ

### బీసీలకు రాజకీయంగా వాటా అందితేనే న్యాయం

### ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బీసీల లక్ష్యమే మా ధ్యేయం



హైదరాబాద్, మేజర్ న్యూస్: బీసీల చైతన్యమే శుక్రవారం మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావును మధ్యప్రదేశ్ సీనియర్ ఐఏఎస్ అధికారి, పబ్లిక్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ చైతన్యం, బహుజన ఏకతపై చర్చించారు. కటకం నర్సింగ్ రావు తాను చేసే ప్రతి కార్యక్రమానికి మీ సహకారం కావాలని కోరగా, పరికిపండ్ల నరహరి మీరు చేపట్టే బీసీ ఉద్యమంలో భాగంగా ప్రతి కార్యక్రమానికి, బీసీ ఉద్యమానికి నా పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. సీనియర్ ఐఏఎస్ అధికారిగా దేశంలోని ప్రధాన నగరమైన మధ్యప్రదేశ్ లో విధులు నిర్వర్తిస్తూ జరుగుతున్న బీసీ ఉద్యమానికి సహకారం అందించడం అభినందనీయమని కటకం నర్సింగరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి (మాస్) రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెదవుర బ్రహ్మయ్య, కంపోజ్ నరహరి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్క కాశీనాథ్, సోషల్ మీడియా ఇంచార్జ్ మహంకాళి శివుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మారోజు రాజు, కస్తూరి అశోక్, ఋషి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లాల్ బహదూర్ శాస్త్రి, గాంధీ జయంతి..




మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): మహత్మగాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రీ జయంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని ఆర్యవైశ్య ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర అధ్యక్షులు మలిపెత్తి శంకర్ పాల్గొని వారి చిత్రపటాలకు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రమేష్, సెక్రటరీ నాగరాజు కాచం, హైదరాబాద్ అవోపా సెక్రటరీ బద్రీనాథ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవంతి, పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షులు దారం వేణుమాధవ్, జాయింట్ సెక్రటరీ కృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ భాస్కర్, మణికొండ ఆర్థిక కార్యదర్శి దేవిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## డి.ఐ భూపతిని కలిసిన స్థానిక నాయకులు..

మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): మణికొండ మున్సిపల్‌లోని రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌కి నూతనంగా వచ్చిన డి.ఐ భూపతిని శుక్రవారం మణికొండ మున్సిపల్ నాయకులు సాయి రెడ్డి, ఆరిఫ్, లక్ష్మారెడ్డి, శివ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని కలిసిన నాయకులు...

మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): దసరా పండుగను పురస్కరించుకొని మణికొండ మున్సిపనల్‌లోని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె. రామక్రిష్ణారెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్ నాయకులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మర్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ బుద్ధొళు శ్రీరాములు, నార్సింగి మర్కెట్ కమిటి డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రవణ్‌కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో షేక్ జహంగీర్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 03): జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యంగ్ ఇండియన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన అమ్మవారి సన్నిధిలో షేక్ జహంగీర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు యంగ్ ఇండియన్స్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు.

## దసరా సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విజయదశమిని పురస్కరించు కుని గురువారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ చౌరస్తాలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావణమేళా కార్యక్రమంలో భాగంగా రావణాసు రుడు గడ్డి బొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేతలు భాగ్యానంద్ రావు, దుంబాల సత్తయ్య, జోగు శ్రీనివాస్, గౌలీకర్ దినేష్, నవాబ్, కాశీనాథ్ యాదవ్ తదితరులు హజరై జమ్మి ఆకును పంచి మౌలాలి డివిజన్ ప్రజలకు 'దసరా శుభాకాంక్షలు' తెలియజేశారు.

## గాంధీనగర్‌లో జాతిపిత గాంధీజీకి ఘన నివాళి



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని మహాత్మాగాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి అసోసియేషన్ నాయకులు, వివిధ పార్టీల నాయకులు పూలమాల వేసి ఘనం గా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మాగాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బుడంపల్లి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మౌల డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, నాయకులు రవి, వెంకటేష్, సత్యనారాయణ, అలీ, మైముదాబేగం , బీఆర్ఎస్ నాయకులు బాలస్వామి, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.





ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఈ నెల ఐదవ తేది ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు మల్కాజిగిరి గాంధీ పార్క్ లో నిర్వహించనున్న విజయ దశమి ఉత్సవానికి హజరు కావాలని కోరుతూ బీజేపీ సీనియర్ నేత, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బక్క నాగరాజు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు లను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. అదే విధంగా వారికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. –మల్కాజిగిరి, మేజర్ న్యూస్

## కన్నుల పండుగగా రావణ దహనం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (అక్టోబర్03)దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలో గురువారం రాత్రి రావణ దహన కార్యక్రమాన్ని కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొనడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు జాతీయ బి సి కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, గుర్రం కేశవులు, హరిప్రసాద్, నరసింహ, లక్ష్మణ్, శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, మానయ్య, కండే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని ఆశయ సాధనకు కృషి

### కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధనకు యువత కృషి చేయాలని గౌతంనగర్ డివిజన్ కార్పొ రేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నా రు. గురువారం మహాత్మాగాంధీ 150 వ జయంతిని పురస్కరించుకుని గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరానెహ్రు నగర్ లో గాంధీ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవా ల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీని యర్ నేత మేకల రాము యాదవ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెడుపై మంచి విజయానికి ప్రతీక దసరా పండుగ

### మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చెడుపై మంచి విజయానికి ప్రతీక దసరా పండుగ అని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి గ్రామం రామాలయం దేవాలయం దగ్గర విజయదశమి సందర్భంగా పూజలు చేసి రావణ దహన కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కురుమయ్య గారి నవీన్ కుమార్ తో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ షిరిడి సాయిబాబా సమాధి ఉత్సవాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సాయినగర్ లోని సాయిబాబా ఆలయంలో శ్రీ షిరిడి సాయిబాబా సమాధి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ కార్య క్రమానికి గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ హాజరై సాయి బాబాను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజ లో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం తీసు కున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారం శ్రీ షిరి డి సాయిబాబా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాముయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనగర్ కాలనీలో భక్తి శ్రద్ధలతో జమ్మిపూజ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విజయదశమి (దసరా) పండుగ సందర్భంగా మౌలాలి డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ, ఫేస్–2 లో జమ్మీపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. పూజ అనంతరం కాలనీవాసులు అమ్మవారి ఆశీస్సులు తీసు కొని జమ్మిని ఒకరికొకరు ఇచ్చుకొని దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు వగ్గు మురళి కృష్ణ, చంద్రశేఖర్ రావు, ప్రతాప్ రెడ్డి, కుమార స్వామి, జయకుమార్, జలందర్ గౌడ్, విజ య్ గౌడ్, నాగరాజు, రవి, శివరామరాజు, చంద్రమోహన్ గౌడ్, రాజు గౌడ్, వగ్గు కార్తీక్, సాయి తేజ, వెంకట్, రాకేష్ గౌడ్, నిఖిల్ గౌడ్, సాయి చరణ్, అవినాష్, యశ్వంత్ గౌడ్, రాహుల్ గౌడ్, యాదగిరి ముదిరాజ్, శివ మహిళలు వగ్గు పద్మ, భాగ్యలక్ష్మి, యాద లక్ష్మి, పద్మ, లక్ష్మి, యాదమ్మ, పావని తదితరులు పాల్గొన్నారు.